జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

కావలెను
రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న
పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి
ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.
ప్రతి వాలంటీర్ కు
నెలకు Rs.25,000/-
Salary ఇవ్వబడును.
విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.
ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా
మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.
లేదా ఈ క్రింది నెంబర్
7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 343 విశాఖపట్నం గురువారం 10 ఆగష్టు 2023 8 పేజీలు వెల : 5.00


# వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా
# నిధులను విడుదల చేసిన జగన్



అమరావతి : వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా నిధులను సిఎం వైఎస్.జగన్ బుధవారం విడుదల చేశారు. ఈ ఏడాది ఏప్రిల్, జూన్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 18,883 జంటలకు రూ. 141.60 కోట్ల ఆర్థిక సాయాన్ని తన క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కి వధువుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లలకు 'వైఎస్సార్ కళ్యాణమస్తు' ద్వారా, ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు 'వైఎస్సార్ షాదీ తోఫా' ద్వారా ఆర్థిక సాయాన్ని అందిస్తున్నామన్నారు. ఏటా నాలుగు విడతల్లో నిధులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వమేదీ చిత్తశుద్ధితో పని చేయలేదని ఆరోపించారు. గతంలో ఎన్నికలే లక్ష్యంగా పథకాలు అమలు చేశారని దుయ్యబట్టారు. చదువు అనే బ్రహ్మాస్త్రం ప్రతి ఒక్కరి చేతిలో ఉండాలని సిఎం కోరారు. వధూవరులిద్దరికీ టెన్త్ ఉత్తీర్ణత తప్పనిసరి చేశామని, తద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలను కచ్చితంగా చదివిస్తారని, పేదరికం నుంచి బయటపడే ఆయుధం చదువు ఒక్కటేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతి మహిళ డిగ్రీ వరకు చదువుకోవాలని సిఎం కోరారు. ప్రతి మహిళ డిగ్రీ చదువుకుంటేనే భవిష్యత్తులో వారి పిల్లలకు మంచి చదువులు అందించగలుగుతారని అన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని సిఎం వైఎస్.జగన్ వివరించారు.

## రెండవ సారి చంద్రుని చుట్టిన
# చంద్రయాన్-3
## ఈ నెల 14 న మూడవ రౌండ్ పూర్తి

సూళ్లూరుపేట (తిరుపతి) : శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి గత నెల 14 వ తేదీ ఇస్రో చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ చంద్రయాన్ - 3 మిషన్ ఇప్పుడు చంద్రుని చెంతకు చేరుకొని జాబిలి చుట్టూ లూనార్ కక్షలో తిరుగుతూ ఉన్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. చంద్రునికి 174 కిలోమీటర్ల సమీప కక్ష నుండి 1437 కిలోమీటర్ల దూరపు కక్షలో తిరిగి రెండవ రౌండ్‌ను పూర్తి చేసిందన్నారు. ఇలా మరో నాలుగు సార్లు తిరిగిన తరువాత చంద్రుని పైకి ల్యాండ్ కాన్నుట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు చంద్రయాన్-3 మిషన్ చంద్రుని చుట్టూ తిరిగే రెండవ రౌండ్‌ను విజయ వంతముగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఇక చంద్రుని కక్షలో మూడవ రౌండ్‌ను ప్రారంభించి, ఈ నెల 14 తేదీ ఉదయం 11:30 నుండి 12:30 గంటల మధ్యన మూడవ రౌండ్‌ను పూర్తి చేస్తుందన్నారు.




## ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మాట్లాడితే
# కేసులు పెడతారా?: చంద్రబాబు



విజయనగరం: ప్రాజెక్టులకు వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెడతారా? అని టిడిపి అధినేత చంద్రబాబు ప్రశ్నించారు. అంగళ్లు ఘటనలో తనపై హత్యాయత్నం కేసు నమోదు సహా వివిధ అంశాలపై విజయనగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దీనికి సంబంధించిన వీడియోలను ప్రదర్శించారు. అంగళ్లులో ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి చేశారని.. ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. "నాపై హత్యాయత్నం చేసి.. తిరిగి నాపైనే హత్యాయత్నం కేసు పెట్టారు. ఇదెక్కడి దుర్మార్గమో నాకు అర్థం కావట్లేదు. ఎన్ఎస్‌జీ, మీడియా, ప్రజల సాక్షిగా నాపై దాడి జరిగింది. చాలాసార్లు నాపై దాడికి యత్నించారు. సైకో ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారమే.. నన్ను ప్రజల మధ్య తిరగనీయకుండా చేయడానినే ఈ కేసులు పెడుతున్నారు. దాడికి కుట్ర పన్నితే.. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన పోలీసులు సైతం అమానుషంగా వ్యవహరించారు. అందుకే అక్రమ కేసులు, దాడి ఘటనపై సమగ్ర విచారణ చేయాలని కోరుతున్నాను. అసమర్థనాయకుడు సీఎం అయితే.. వ్యవస్థలు ఇలానే ఉంటాయి" అని చంద్రబాబు మండిపడ్డారు

# మణిపూర్‌లో 'భారతమాత' ను హత్య చేశారు: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : మణిపూర్‌లో భారతమాతను హత్య చేశారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పార్లమెంటులో అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా బుధవారం రాహుల్ గాంధీ మాట్లాడారు. అధికార బిజెపి పార్టీలోని సభ్యులు దేశద్రోహులు అని ధ్వజమెత్తారు. మణిపూర్ మండిపోతుంటే ప్రధాని ఆరాష్ట్రంలో ఎందుకు పర్యటించలేదని నిలదీశారు. అంటే ఆ రాష్ట్రాన్ని భారతదేశంలో భాగమని ప్రధాని భావించడం లేదా అని ప్రశ్నించారు. ఇటీవల తాను మణిపూర్ వెళ్లానని, కానీ ప్రధాని ఇప్పటి వరకు ఆరాష్ట్రానికి వెళ్లలేదని అన్నారు. తాను మణిపూర్ అనే పదాన్ని ఉపయోగించాను కానీ వాస్తవానికి అక్కడ మణిపూర్ మిగిలిలేదని .. ఆ రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేశారని దుయ్యబట్టారు." కొన్ని రోజుల క్రితమే నేను మణిపుర్ వెళ్లాను. అక్కడి పునరావాస శిబిరాల్లో మహిళలు, పిల్లలతో మాట్లాడాను. మీకు ఏమి జరిగింది..? అని ఓ మహిళను ప్రశ్నించా.. ఆమె మాట్లాడుతూ.. 'నా ఒక్కగానొక్క కొడుకును కళ్లెదుటే కాల్చిచంపారు. ఆ రోజు రాత్రి మొత్తం నా బిడ్డ శవం వద్దే పడి ఉన్నాను. ఆ తర్వాత నాకు భయం వేసింది. చివరికి కట్టుబట్టలతో వచ్చినట్లు చెప్పింది " అని అన్నారు. ఓ ఫొటో మాత్రం చూపిందని అన్నారు. "మరో క్యాంపులో ఓ సోదరిని ప్రశ్నించగా..ఆమె భయంతో వణికిపోయింది. ఆ తర్వాత స్పృహ కోల్పోయింది. మీకు రెండు ఉదాహరణలు మాత్రమే చెప్పాను. బిజెపి రాజకీయాలు మణిపూర్‌ను చంపలేదు, కానీ మణిపూర్‌లో భారత దేశాన్ని హత్య చేసింది. మణిపూర్‌లో భారతదేశం హత్య చేయబడింది మణిపూర్ ప్రజలను చంపడం ద్వారా మీరు భారత మాతను హత్య చేశారు. మీరు దేశ భక్తులు కాదు.. దేశద్రోహులు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మణిపుర్‌లో భారత్‌ను హత్య చేశారు. దేశం ప్రాణం తీశారు. అందుకే మీ ప్రధాని మణిపుర్‌కు వెళ్లడంలేదు" అని బిజెపి పై విరుచుకుపడ్డారు. "మీరు ఎక్కడికక్కడ కిరోసిన్ చల్లుతున్నారు. మీరు మణిపూర్‌కు నిప్పుపెట్టారు. ఇప్పుడు హర్యానాలోనూ అదే పనిచేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల నుహ్, గురుగ్రామ్ జిల్లాల్లో చోటుచేసుకున్న మత ఘర్షణలను ప్రస్తావించారు. రావణుడు ఇద్దరి మాటలను మాత్రమే చెవికెక్కించుకున్నట్లే, అలాగే ప్రధాని మోడీ అమిత్ షా, అదానీల మాటలను మాత్రమే వింటారని అన్నారు. భారత్ జోడో యాత్ర గురించి కూడా రాహుల్ లోక సభలో వివరించారు.

## ఇకపై ఏపీ పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఏడు పేపర్లే..:బొత్స

అమరావతి, ఆగస్టు 9: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో గత ఏడాది (2022-23) ఆరు పేపర్లతో పబ్లిక్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏడాది మాత్రం ఏడు పేపర్ల విధానం అమలు చేయాలని ఏపీ విద్యాశాఖ నిర్ణయించింది. సైన్స్ పేపర్‌ను భౌతిక, రసాయన శాస్త్రాలను కలిపి ఒక పేపర్‌గా 50 మార్కులకు ఉంటుంది. మరో పేపర్ జీవశాస్త్రంకు 50 మార్కులకు విడివిడిగా ప్రశ్నాపత్రం ఇస్తారు. రెండు పేపర్లకు 17 చొప్పున ప్రశ్నలు వస్తాయి. రెండు పేపర్లకు కలిపి 35 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణత సాధించినట్లుగా పరిగణిస్తామని విద్యాశాఖ పేర్కొంది. ఈ మేరకు ఆగస్టు 8వ తేదీన విజయవాడలో నిర్వహించిన సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పదో తరగతి పరీక్షల్లో తీసుకువస్తున్న మార్పులను ప్రకటించారు.

(మిగతా 2లో..)

# మహా ధర్నాను భగ్నం చేసిన పోలీసులు
## కార్మిక సంఘాల నేతలు అరెస్ట్



కాకినాడ : కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన మహా ధర్నాను పోలీసులు ఆదులోనే భగం చేశారు. బుధవారం కాకినాడ జిల్లా పరిషత్ సెంటర్‌కు చేరుకున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోర్ట్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు, పోలీసులు మధ్య తోపులాట జరిగింది. మోడీ విధానాలను ప్రశ్నిస్తే జగన్ అరెస్టులు చేయడం సిగ్గుచేటు అని కార్మిక సంఘాల నేతలు ఈ సందర్భంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా సిఐటీయూ జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబీ రాణి మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చేసి అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దుచేయాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో హింసను అరికట్టి, బాధితులను ఆదుకోవాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, స్కీం వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఉపాధి హామీపథకాన్ని 200 రోజులకు పెంచి కనీస వేతనాలు చెల్లించాలన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమానపనికి, సమానవేతనం చెల్లించాలని, మహిళల్లపై హింసను అరికట్టి, అన్ని ప్రభుత్వ, ప్రేవేటు సంస్థలలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ కనీస పెన్షన్ 9వేలు చెల్లించాలని, ట్రాన్స్ పోర్ట్, హమాలి, భవన నిర్మాణం, ఆటో కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించలేక నిరంకుశంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అరెస్టులు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అరెస్టులకి నిరసనగా స్టేషన్ లో ధర్నా కొనసాగించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్వరరావు, ఏఐసీసీటీయ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, టీఎన్టీయుసి జిల్లా నాయకులు రాజారావు, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడకొండ తదితరులు మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వానికి 2016లో 13 కేంద్ర కార్మికసంఘాలు పైన పేర్కొన్న డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, వీటిలో ఒక్క డిమాండ్ను కూడా 7ఏళ్లలో మోడీ ప్రభుత్వం పరిష్కరించలేని కారణంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్ట్ 9 న జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. (మిగతా 3లో..)

ఆంధ్రా & తెలంగాణ రాష్ట్రాల పరిధిలో ఉన్న
మండలాలలో పొలిటికల్ లీడర్స్, ప్రామినెంట్ లీడర్స్
మరియు ఎన్జీవోస్‌ల నుండి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల
మీద ఒక 3 నిమిషాల నిడివిగల బైట్ తీసుకుని పంపించగల
సత్తాఉండి, స్వంత ద్విచక్ర వాహనం, హెచ్.డి. క్వాలిటీ ఉన్న
స్మార్ట్ ఫోన్ కలిగిన అభ్యర్థులు కావలెను.
వేతనం : 15,000/- P.M. + TA DA Actual
Forward applications through
WhatsApp to the following no
AP Contact
9441503772, 9000621111
TS Contact
9154958315,8886022523

మాస్టర్ కీ TV ఛానల్
Sneha TV
NEWS IS RIGHT

# మతం విడిచి పోతున్నారు

మారిపోతున్నారు మారిపోతున్నారు
మతం విడిచి పోతున్నారు అని గగ్గోలు పెట్టే మూడు శాతం మూఢులారా!
ఎందుకు మారిపోతున్నారు? అని నిన్ను నీవు ప్రశ్నించుకున్నావా?
మనమంతా హిందువులంటావ్, బంధువులంటావ్, భరతమాత నుదిటి సింధూర బిందువులంటావ్.
గుడిలోకొస్తే గుడ్డలిప్పదీసి కొడతావ్.
ప్రసాదమడిగితే పనివాళ్ళనే కనికరంకూడా లేకుండా పిర్రలపై వాతలు పెడతావ్.
మంచినీళ్ళు త్రాగినందుకు మరణదండన వేస్తావ్.
ఆడబిడ్డలను మాతంగులను దేవదాశీలను చేస్తావ్. చేసి అనైతికంగా అనుభవిస్తావ్.
మనిషిగా గుర్తించవు సరికదా పశువులకన్నా హీనంగా చూస్తావ్.
నీవూ ఒక మనిషేవేనన్న సంగతి మరచిపోతావ్.
అద్దెకు ఇల్లివ్వవ్, ప్రేమిస్తే పెళ్ళికి పిల్లనివ్వవ్. పైగా ప్రేమించిన పాపానికి చంపేస్తావ్.
చదువునీ జ్ఞానాన్ని అర్హతలనూ గుర్తించవ్.
పోస్టుల్లో పక్కన పెడతావ్.
లెక్కల్లో చివరన పెడతావ్.
కడబంతిలోనే ఆకులేస్తావ్.
సాటి మనిషి అనే సోయలేకుండా బ్రతికేస్తావ్.
తలపాగా పెట్టుకుంటే తలతీసేయాలనుకుంటావ్.
గుర్రమెక్కిన నేరానికి గూబపగల గొడుతున్నావ్.
చెప్పులేసుకుని నిలబడితే సివాలెత్తిపోతావ్.
పంచె కట్టుకుంటే పంచాయితీ పెడతావ్.
పట్టుకోక కడితే పిచ్చెక్కిపోతావ్.
క్షణక్షణం కులగోత్రాలు చూస్తావ్.
అవసరానికి వాడుకుంటావ్, అవసరంతీరాక నీహిందువునే నీబంధువునే నివ్నుజాతివాడనీ అంటరానివాడనీ నిలువులోతు పాతరేస్తావ్.
నికృష్టుడని ప్రచారం చేస్తావ్.
నీదుంపదెగ,
నీహిందువులైన నీబంధువులైన అంటరాని వారి సమాధులపై నీ ఆకాశ హర్మ్యాలకు పునాదులేసుకుంటావ్.
మారిపోతున్నారని ఏడ్చే ముందు నిన్ను నువ్వు సంస్కరించుకో.
సర్వ మానవులు సమానమేనన్న నిజంతెలుసుకో.
మనిషిని మనిషిగా గుర్తించడం ప్రేమించడం నేర్చుకో.
సమానత్వాన్ని కాదనే అశాస్త్రీయ శాస్త్రాలను తిరగరాసుకో.
మతమౌఢ్యం నుంచి కులక్రౌర్యం నుంచీ నువ్వు బయటపడితే చాలు, ఒక్కడుకూడా బయటికిపోడు.
నువ్వు మారకుండా, నిన్నునీవు సంస్కరించుకోకుండా, మనిషిని మనిషిగా చూడకుండా ఉన్నంతకాలం మతమార్పిడి జరుగుతుంది. జరుగుతూనే ఉంటుంది.
ఆపడం నీతరం కాదు కదా నిన్ను పుట్టించాడని నువ్వు నమ్మే ఆ బ్రహ్మ తరం కూడా కాదు.



తాతపూడి రవీంద్రనాథ్ టాగోర్

# ఏపీ ఫైబర్ నెట్ "ఫస్ట్ డే ఫస్ట్ షో"కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన

**త్వరలో ఫైబర్ నెట్ ద్వారా అందుబాటులోకి ఓటీటీ ప్లాట్ ఫామ్స్**
**ఎంఎస్ వోలకు రాయితీలు ఇచ్చే అంశంపై ఆలోచించి తగు నిర్ణయం**
**బీఎస్ఎన్ఎల్ సహకారంతో గ్రామస్థాయిలో సైతం ఇంటర్నెట్ అందించేందుకు కృషి**
**ప్రజలందరికీ తక్కువ ధరకు సెటప్ బాక్స్ లు అందించేందుకు చర్యలు**
**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్ పి. గౌతమ్ రెడ్డి**

విజయవాడ,ప్రజా పాలన ప్రతినిధి : ఫైబర్ నెట్ సెటప్ బాక్స్ లను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్ పి. గౌతమ్ రెడ్డి వెల్లడించారు. బుధవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ మూడవ అంతస్తులో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫైబర్ నెట్ లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో పి. గౌతమ్ రెడ్డి అధ్యక్షతన ఏపీ ఫైబర్ కేబుల్ రాష్ట్ర ఎంఎస్ వో, ఎల్ సీవోలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఎఫ్ఎల్ ఛైర్మన్ పి.గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఫైబర్ నెట్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఫస్ట్ డే ఫస్ట్ షోకు ప్రేక్షకుల స్పందన బాగుందన్నారు. త్వరలో ఫైబర్ నెట్ ద్వారా ఓటీటీ ప్లాట్ ఫామ్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ఎంఎస్ వోలకు రాయితీలు ఇచ్చే అంశాన్ని ఆలోచిస్తున్నామన్నారు. ప్రైవేట్ సంస్థల కంటే ధీటుగా ప్రజలకు ఏపీ ఫైబర్ నెట్ సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలందరికీ బీఎస్ఎన్ఎల్ సహకారంతో ఇంటర్నెట్ అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సెటప్ బాక్స్ ల ధర ఎంత నిర్ణయించాలి, ఎన్ని సెటప్ బాక్స్ లు కొనాలన్న అంశంపై ఎమ్ ఎస్ వోలు, అధికారులతో చర్చిస్తున్నామన్నారు. కొత్త బాక్స్ లు కొనాలని ఆలోచన చేస్తున్నామన్నారు. వారంలో ఈ అంశంపై తుది నిర్ణయం వెలువడుతుందన్నారు. అవసరమైతే ప్రజలందరికీ తక్కువ ధరకు సెటప్ బాక్స్ లు అందజేస్తామని గౌతమ్ రెడ్డి అన్నారు. సమావేశంలో ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ ఎండీ ఎం.మధు సూధన్ రెడ్డి, రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ఎమ్ ఎల్ వోలు, ఎల్ సీవోలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండో విడత ట్రిపుల్ ఐటీ కౌన్సిలింగ్ ప్రారంభం



నూజివీడు, ఆగస్టు 09, ప్రజాపాలన ప్రతినిధి: ఆర్జీయూకేటీ 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి మొదటి దశ కౌన్సిలింగ్ లో మిగిలిపోయిన 771 సీట్లకు బుధవారం రెండవ దశ కౌన్సిలింగ్ ను నూజివీడు క్యాంపస్ నందు ప్రారంభించారు. ఉదయం కౌన్సిలింగ్ ప్రక్రియను ఆర్జీయూకేటీ ఛాన్సలర్ ఆచార్య కే.సి.రెడ్డి, వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎం.విజయ్ కుమార్, డైరెక్టర్ ఆచార్య జి.వి.ఆర్ శ్రీనివాసరావు పర్యవేక్షించారు. 404 మందిని పిలువగా 250 మంది అడ్మిషన్ పొందారు. ఇందులో నూజువీడు క్యాంపస్ లో ఒక విద్యార్థి, ఒంగోలు క్యాంపస్ లో 71 మంది విద్యార్థులు, శ్రీకాకుళం క్యాంపస్ లొ 178 మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు ఆర్జీయూకేటీ అడ్మిషన్స్ కన్వీనర్ ఆచార్య గోపాలరాజు

## సంక్షేమాభివృద్ధికి పాటుపడుతున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి: మంత్రి జోగి రమేష్



నందిగామ : ఆగస్ట్ 09, ప్రజాపాలన :ప్రతి ఇంటి సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తూ వారి సంక్షేమాభివృద్ధికి పాటుపడుతున్న జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రజలను కోరారు.పెడన మండలం, నందిగామ సచివాలయం పరిధిలోని నందిగామ గ్రామంలో ఆయన బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరిస్తూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంతకంతో కూడిన కరపత్రాన్ని లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా మంత్రి ఇంటింటిని సందర్శిస్తూ గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. ఒక్కొక్క లబ్ధిదారునకు నవరత్నాల పథకాలతో ఎంత లబ్ధి పొందుతున్నది మంత్రి స్వయంగా వివరించారు. తమకు సక్రమంగా అందుతున్న పథకాల పట్ల లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలందరి సంక్షేమం కోసం నిత్యం శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మనసారా ఆశీర్వదించాలని కోరారు. రానున్న కాలంలో మరింత సంక్షేమాభివృద్ధికి ప్రజలందరూ ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. కుల మత ప్రాంత పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అర్హతే ప్రామాణికమని, పథకాలను అందించడంలో ఎలాంటి అవినీతికి తావు లేదని పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయనున్నట్లు మంత్రి తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పట్ల తమకు ఎలాంటి లోటు లేదని, డ్రైనేజీలు, అంతర్గత రహదారులు, గ్రామ చెరువుకు ర్యాంపును నిర్మించాలని గ్రామస్తులు మంత్రిని కోరగా, సచివాలయం, నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అందించే నిధులతో తప్పకుండా నిర్మిస్తామని మంత్రి వారికి హామీ ఇచ్చారు. ఆయా పనులకు సంబంధించిన అంచనాలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చారుమతి, ఎంపీపీ రాజులపాటి వాణీ, పెడన ఎంపిడిఓ వి.రెడ్డయ్య, తహసిల్దారు పి.మధుసూదనరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు గొల్లపల్లి విద్యార్థులు ఎంపిక



నూజివీడు, ఆగస్టు 09, ప్రజాపాలన ప్రతినిధి :నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి రాధికా రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుధవారం విజయవాడలోని గుణదల ఇన్నర్ రింగ్ రోడ్డు సమీపంలోని అంబిటాస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో జరిగిన జిల్లా జూనియర్ బాలబాలికల ఫెన్సింగ్ జట్ల ఎంపికలో ఐ ఉగ్ర ఇప్పి ఈవెంట్లో, పి నిఖిల్ కుమార్ సాబర్ ఈవింట్‌లో ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 12, 13 తేదీలలో భీమవరంలోని ఎస్ ఆర్ కె ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే 9వ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పి రవీంద్ర ను, విద్యార్థులను విద్యా కమిటీ ఛైర్మన్ పల్లగాని వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జల్ది లక్ష్మి, రంగారావు, నాన్ టీచింగ్ సిబ్బంది రవిబాబు, నారాయణ పాల్గొన్నారు.

## మిల్క్ సొసైటీ డైరెక్టర్ గా శివజ్యోతి ఏకగ్రీవం



నూజివీడు, ఆగస్టు 09, ప్రజాపాలన ప్రతినిధి : నూజివీడు మండలం అన్నవరం గ్రామపంచాయతీ శివారు వెంకటాద్రిపురం గ్రామానికి చెందిన శనగల వెంకట శివ జ్యోతి కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల సొసైటీ డైరెక్టర్ గా ఏకగ్రీవంగా బుధవారం ఎన్నికయ్యారు. మహిళా డైరెక్టర్ విభాగంలో ఎవరూ పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల శివజ్యోతికి పాల ఉత్పత్తిదారులు, సొసైటీ ఉద్యోగులు, అధికారులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు శివ జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా పాల ఉత్పత్తిదారులు, పశువుల పెంపకం దారులు, రైతులకు అందుబాటులో ఉంటానని శివజ్యోతి చెప్పారు. పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం కురోభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# విద్య ద్వారానే నాగరిక సమాజంలో కలిసి తమ హక్కులను ఉనికిని ఆదివాసీలు కాపాడుకోవాలి: డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు

మచిలీపట్నం కలెక్టరేట్ : ఆగస్ట్ 09, ప్రజాపాలన :ఆదివాసీలు నేటికీ అనేకరంగాల్లో వెనకబాటులోనే ఉన్నారని, విద్య ద్వారానే నాగరిక సమాజంలో కలిసి తమ హక్కులను ఉనికిని కాపాడుకోగలుగుతారని కృష్ణాజిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.బుధవారం మచిలీపట్నం జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో కృష్ణాజిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం భారతరత్న డా. బీ. ఆర్. అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, ఏకలవ్యుడు, చెంచులక్ష్మి , సంత్ సేవాలాల్ మహారాజ్, వెన్నెలకంటే రాఘవయ్య తదితర మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.మైలవరం గురుకుల పాఠశాల బాలికలు బంజారా నృత్యంతో, ఉయ్యూరు గురుకుల పాఠశాల విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది అనంతరం ఉయ్యూరు గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె. కృష్ణమోహన్ ఆదివాసీ దినోత్సవం గూర్చి సంక్షిప్త వివరణ ఇచ్చారు. కృష్ణాజిల్లా గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన ఆర్థిక సంస్థ (ఎస్.టి.కార్పొరేషన్) ద్వారా 2022-23 సంవత్సరంలో గిరిజనాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేదికను క్లుప్తంగా డిఆర్ఓ వివరించారు.జగనన్న విద్యా కానుక : 2023-24 సంవత్సరమునకు (స్కూల్ బ్యాగ్. 3 జతలు దుస్తులు నోటు పుస్తకాలు టెస్ట్ పుస్తకాలు, బెల్టు, 1 జత షస్ మరియు 2 జతలు సాక్స్ లు ఇవ్వబడుచున్నది. మెట్రిక్ అనంతర ఉపకార వేతనములు (వై.యస్.ఆర్. నవశకం): 2022-23 వ సంవత్సరము నందు జగనన్న విద్యా దీవెన ( ఫీజు రీయంబర్స్ మెంట్ ) క్రింద 528 మందికి గాను రూ. 144.08 లక్షలు జగనన్న వసతి దీవెన (మెయింట్ నెన్స్) క్రింద 500 మందికి గాను రూ 91.90 లక్షలు వారి తల్లుల ఖాతాలకు జమ చేయడమైనదని తెలిపారు.ఉచిత విద్యుత్ పథకం (200 లోపు యూనిట్స్): 2022-23 వ సంవత్సరము నందు 8229 మంది.లబ్దిదారులకు గాను రూ.2.52 కోట్లు చెల్లించినట్లు తెలిపారుఅనంతరం జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఫణి దూర్జిటి మాట్లాడుతూ, జిల్లాలో ప్రధానంగా ఉన్నటువంటి ఎరుకుల, లంబాడీ, యానాది వర్గాల వారి అభివృద్ధి కోసం అనేక రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.గృహ నిర్మాణాలు : జగనన్న గృహ నిర్మాణముల నిమిత్తము ప్రత్యేకముగా సర్దుబాటు క్రింద వివిధ మండలాలలో ని 60 మందికి గాను రూ.37.80 లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు. పామర్రు మండలంలో అగ్ని బాధిత 4 కుటుంబాలకు గృహ నిర్మాణము, వంట సామాగ్రి నిత్య అవసర వస్తువుల కొరకు రూ.1.27 లక్షలు మంజూరు చేయటం జరిగిందని తెలిపారు. గృహ మర్మత్తులు: యానాది, ఎరుకుల గిరిజన గృహాలు పూర్తిగా నివాస యోగ్యముగా లేనందున వాటి మరమ్మత్తుల నిమిత్తం మచిలీపట్నం, చల్లపల్లి, పెనమలూరు కృత్తివెన్ను మండలాలలో 218 మందికి రూ.11035 లక్షలు మంజూరు చేయటం జరిగిందన్నారు. మినీట్రక్ పథకం క్రింద 5 గురు లబ్దిదారులకు గాను 26.15 లక్షలు మంజూరు చేయటం జరిగిందని, అలాగే 28 మంది హెచ్.ఐ.వి లబ్దిదారులకు గాను రూ.28.00 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. చేపల పంజరాలు ఏర్పాటుకు గాను రూ. 5.00 లక్షలు మంజూరు చేయటం జరిగింది.18 మంది గిరిజన లబ్దిదారులకు ఏపీఎస్ఆర్టీసీ ద్వారా హెవీ వెహికల్ శిక్షణకు గాను ఒక్కొక్కరికి రూ. 23,600/- లు, కోర్స్ ఫీజు క్రింద రూ. 5000/- లు స్టై ఫండ్ తో కలిపి మొత్తము రూ. 5,17,000/-లు మంజూరు చేసినట్లు తెలిపారు. మచిలీపట్నంలో 20 మంది యానాది లబ్దిదారులకు గిల్ట్ నగల తయారీ క్రింద స్కిల్ డెవలప్మెంట్ వారిచే శిక్షణ ఇవ్వటం జరిగిందని డిస్టిక్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫణి ధూర్జటి వివరించారు. ఈ కార్యక్రమంలో వైనార్టీ నాయకులు జక్కుల ఆనందబాబు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాల కింద జిల్లాలో అర్హులైన 727 జంటలకు రూ.5.67 కోట్ల రూపాయలు




మచిలీపట్నం కలెక్టరేట్ : ఆగస్ట్ 09, ప్రజాపాలన వైయస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాల క్రింద మూడో విడత ఏప్రిల్-జూన్ 2023 త్రైమాసికంలో రాష్ట్రవ్యాప్తంగా వివాహం చేసుకున్న అర్హులైన జంటలకు ఆర్థిక సాయం బుధవారం సీఎం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి బటన్ నొక్కి తల్లుల ఖాతాల్లో జమ చేశారు.జిల్లా కలెక్టర్ పి రాజాబాబు బుధవారం కలెక్టరేట్ నుండి ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని, అనంతరం కృష్ణాజిల్లాలో 727 జంటలకు రు.5.76 కోట్ల రూపాయలు నమూనా చెక్కు పంపిణీ గావించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలైన తల్లిదండ్రులు తమ పిల్లలను బాగా చదివించి వారి పెళ్లిళ్లు అప్పులు పాలవకుండా గౌరవప్రదంగా జరిపించాలని కోరుకుంటారు అలా పేదరికంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగుల, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని ఆడపిల్లల కోసం ప్రభుత్వం వైయస్సార్ కళ్యాణమస్తు వైయస్సార్ షాదీ తోఫా అమలు చేస్తున్నదని అన్నారు. బాల్య వివాహాలు నిషేధించాలని అక్షరాస్యత పెంచాలని ఈ పథకాల లక్ష్యం అన్నారు.ఈ పథకాల కింద జిల్లాలో మొదటి రెండు విడతల్లో 563 జంటలకు 4.41 కోట్లు పంపిణీ గావించగా, ఈరోజు మూడో విడత పంపిణీ చేసినట్లు తెలిపారు.

లబ్ధిదారుల అభిప్రాయాలు

బందరు మండలం భోగిరెడ్డిపల్లి పంచాయతీ రామఖండం గ్రామానికి చెందిన లబ్ధిదారులైన చిరువురి లహరి, శాంతి కిరణ్ తాము ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దంపతులమని, ఇరువురు డిగ్రీ వరకు చదువుకున్నామని, తన భర్త చల్లపల్లిలో ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారని లహరి తెలిపింది. వైయస్సార్ కళ్యాణమస్తు పథకం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. తనకు జగనన్న విద్యా దీవెన, అమ్మబడి పథకాల క్రింద జగనన్న ఇచ్చిన ఆర్థిక సాయంతో కష్టపడి చదువుకున్నానని, ఇప్పుడు వివాహం చేసుకున్నామని సంతోషంగా ఉన్నామని, తన తల్లికి జగనన్న తోడు పథకం మంజూరు అయిందని, పేద కుటుంబాలకు ఎంతో మంచి చేస్తున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక బచ్చుపేట 14వ వార్డు సచివాలయం పరిధిలో ముస్లిం లబ్ధిదారు హాఫీజ తనకు వైయస్సార్ షాది తోఫా పథకం కింద లక్ష రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. తాను టీచర్ ట్రైనింగ్ కోర్స్ చేశానని, తన భర్త జమీర్ డిగ్రీ వరకు చదివారని, ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్ పర్సన్ శ్రీమతి బొర్ర లక్ష్మి దుర్గ నాగ భవాని, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా డిఆర్డిఏ పిడి పిఎస్ఆర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కొడాలి నాని క్షమాపణ చెప్పాలి

## చిరంజీవి ఫ్యాన్స్, జనసేన నాయకులు ఆందోళన



గుడివాడ : గుడివాడలో మెగాస్టార్ అభిమానులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని క్షమపణ చెప్పాలని కోరుతూ బుధవారం ఆందోళన చేశారు. సినీ హీరో మెగాస్టార్ చిరంజీవిపై మాజీ మంత్రి కొడాలి నాని చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ చిరంజీవి అభిమానులు, జనసేన నాయకలు చేసిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. డౌన్ డౌన్ కొడాలి నాని. జై చిరంజీవ అంటూ నినాదాలు చేస్తూ పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న చిరంజీవి అభిమానులను విజయవాడ వన్వే రోడ్డులో పోలీసులు అడ్డుకోవడంతో కోపోద్రోక్తులైన అభిమానులు కొడాలి నాని క్షమాపణలు చెప్పాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అభిమానుల ర్యాలీని పోలీసులు ముందుకు వెళ్ళనీయకపోవడంతో ఇరువర్గాల మధ్య భారీ తోపులాట జరిగింది. ఆందోళన అడ్డుకునే క్రమంలో చిరంజీవి యువత అధ్యక్షుడు కందుల రవి, జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌తోపాటు పలువురు అభిమానులను పోలీసులు అరెస్టు చేయడంతో, పోలీసు వాహనాలను ముందుకు వెళ్ళనీయకుండా అభిమానులు అడ్డంగా పడుకున్నారు. భారీగా చేరుకున్న అభిమానులను అదుపు చేయలేకపోయిన పోలీసులు, ముఖ్య నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. మిగిలిన అభిమానులు ఏజికే స్కూల్ సెంటర్లో విజయవాడ రోడ్డుపై ధర్నా నిర్వహించి, వంగవీటి మోహన రంగా విగ్రహానికి క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చిరంజీవి, రంగా అభిమానుల ఓట్లతో గెలిచిన కొడాలి నాని ఓ పెద్ద చెకోడీ గాడని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేసి, ఎన్నికల్లో కొడాలి నానికు గుణపాఠం తప్పదని, స్థాయి మరిచి మెగాస్టార్ చిరంజీవిని విమర్శించిన కొడాలి నాని బహిరంగ క్షమాపణ చెప్పే వరకు ఆందోళన విరమించే ప్రసక్తి లేదని అభిమానులు స్పష్టం చేశారు. చిరంజీవి, జనసేన నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రావి 2టౌన్ పోలీస్ స్టేషన్ లో ఉన్న చిరంజీవి అభిమానులను, జనసేన నాయకులను టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం జగన్ పరిపాలనలో కూని అయిందన్నారు. చిరంజీవి మాట్లాడిన వాస్తవ మాటలను మంత్రులు, ముఖ్యమంత్రి వక్రీకరిస్తున్నారన్నారు. కొడాలి నానికి ప్రజలు బుద్ధి చేప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. అనతనరం 2టౌన్ పోలీసుల అరెస్టు చేసిన నాయకులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 9 (ప్రజా పాలన ప్రతినిధి): సమిష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారం నిష్కలమైన జీవితాలకు సాక్ష్యాలు ఆదివాసీలు, ఆదివాసి బిడ్డలందరికీ ప్రపంచ "ప్రపంచ ఆదివాసి దినోత్సవం" సందర్భంగా నరసరావుపేట పట్టణంలోని స్థానిక టౌన్ హాలు నందు నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐ.ఏ.ఎస్., గౌరవ ప్రజా ప్రతినిధులు, జడ్పీ చైర్మన్, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు మరియు జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొని, ఆదివాసి అమరవీరులకు పుష్పాంజలి గటించారు.

## ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ రైల్వే మెన్ ఫెడరేషన్ రేణిగుంట నూతన కమిటీ సమావేశం

రేణిగుంట : అనుబంధ సంస్థ అయినటువంటి రేణిగుంట రైల్వే పెన్షన్ ఆర్ అసోసియేషన్ కార్యాలయంలో బ్రాంచి ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఏ.ఐ.ఆర్.ఎఫ్ .గుంటకల్ డివిజనల్ కార్యవర్గాన్ని గుంతకల్లు లో ఉన్న వి సుంకప్ప డివిజనల్ సెక్రెటరీగారి సిఫారసుతో యస్.ధర్, AIRRF నేషనల్ ప్రెసిడెంట్ ఆమోదింప చేసి ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా గుంటకల్ డివిజనల్ ప్రెసిడెంట్ గా రేణిగుంట బ్రాంచ్ సెక్రటరీగా ఉన్న గుమ్మడి జయంత్ కుమార్ గారిని , జి వెంకటయ్య, వైస్ ప్రెసిడెంట్ గారిని, ఆర్ ఎస్ జ్ఞాన శేఖర్ డివిజనల్ అసిస్టెంట్ ట్రెజరర్ గారిని డివిజనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ గా నియమితులైన కె భూషణం గారిని రేణిగుంట లో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం AIRRF పాట్రన్ మరియు చీఫ్ అడ్వైజర్ సంజీవరాయప్ప గారి అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ చైర్మన్ వెంకట ముని , బ్రాంచ్ ట్రెజరర్ అన్బు , జాయింట్ సెక్రటరీలు ఎస్ హసన్ సాహెబ్, పి ఆర్ రెడ్డి, వి రామమూర్తి, సహాయ కార్యదర్శులు ఏ రవీంద్రబాబు, పి వెంకటేశ్వర్లు , మాజీ సెక్రెటరీ ఎల్, జి రాజేంద్ర ప్రసాద్ , వాసుదేవన్ , కృష్ణంరాజు మొదలగువారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కొత్తగా ఎన్నికైనటువంటి డివిజనల్ కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల కోసం కృషి చేస్తామని వారికి అందుబాటులో ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమం లో జి జయంత్ కుమార్ సెక్రటరి, రేణిగుంట గుంతకల్లు డివిజినల్ ప్రసిడెంట్, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్‌తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలు



గుడివాడ : సూపర్‌స్టార్ ఘట్టమనేని మహేష్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక నెహ్రూచౌక్ సమీపంలోని చౌదరి ఎలక్ట్రికల్స్ వద్ద మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు పంతగాని సురేష్ ఆధ్వర్యంలో జప్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా టిడిపి నాయకులు వాసే మురళీ, గోకవరపు సునీల్, గడ్డం ప్రకాష్‌దాస్, జనసేన నాయకుడు సందు పవన్, ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకులు శివాజీ, పాల్గొని మహేష్‌బాబు జన్మదిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం భోజనం, పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సూపర్‌స్టార్ ఘట్టమనేని మహేశ్‌బాబు చిత్రసీమలో రారాజుగా నిలవాలన్నారు. అభిమానులు ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్స్ ఆర్.రాజా, కుందేటి వంశీ, వేముల శేఖర, అనీలు, సునీల్, అజయ్, బోయిన పాండు, తదితరులు పాల్గొన్నారు.

## నామమాత్రపు రుసుంతో అందుబాటులోకి జాతీయ జెండా: తపాలశాఖ సుపరింటెంట్



గుడివాడ : ఆజాధీక అమృత్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 15వ తేదీ నిర్వహించే స్వతంత్ర దినోత్సవ వేడుకలకు తపాలాశాఖ ఆధ్వర్యంలో నామమాత్రపు రుసుముతో త్రివర్ణ పతాకాలు అందించడం జరుగుతుందని గుడివాడ హెడ్‌పోస్ట్ ఆఫీస్ సూపరిండెంట్ మద్దిపట్ల శ్రీనివాసమూర్తి తెలిపారు. బుధవారం స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్‌లో ఆగస్టు 15వ తేదీ ప్రజలకు కేవలం 25 రూపాయల నామమాత్రపు రుసుముతో అందించే జాతీయ పతాకాలను సూపరిండెంట్ మద్దిపట్ల శ్రీనివాసమూర్తి హాస్టల్ సిబ్బందితో కలిసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

**గుత్తా చంటి వితరణ**

ఆగస్టు 15 సందర్భంగా ప్రతి ఇంటి మీద మన జాతీయ జెండా ఎగరాలని స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని దానికి పదివేల రూపాయలు చెక్కుని గుత్త శివరామకృష్ణ (చంటి) గుడివాడ పోస్టల్ డిపార్ట్మెంట్‌కి అందజేశారు ఈ కార్యక్రమంలో విజయవాడ మెట్రో పాలిటెక్ మెజిస్ట్రేట్ దేవు నరసింహారావు పోస్టల్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వారాహి విజయ యాత్రకు మెడికల్ కిట్లు



నూజివీడు, ఆగస్టు 08, ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టే వారాహి విజయ యాత్రలో అంబులెన్స్ విభాగం జనహిత కార్యక్రమంలో నూజివీడు జనసేన పార్టీ నేత బర్మా ఫణిబాబు ఆధ్వర్యంలో మెడికల్ కిట్లు వితరణగా అందించడం జరిగింది. ఈ మేరకు మంగళవారం పార్టీ డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు పాకనాటి గౌతం కు మెడికల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా నూజివీడు జనసేన పార్టీ నేత బర్మా ఫణిబాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పిలుపుతో లక్షలాదిమంది వారాహి విజయ యాత్రకు తరలి వస్తుంటారని, ఏ విధమైన అవాంతరాలు యాత్రలో కలుగకూడదని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. అత్యవసరమైన సమయంలో అంబులెన్స్ విభాగం జనహితలో అభిమానులు, కార్యకర్తల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే ప్రథమ చికిత్స నిమిత్తం మెడికల్ కిట్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంతటి గొప్ప సేవ చేసేందుకు తనకు అనుమతినిచ్చినందుకు జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ సందర్భంగా బర్మా ఫణి బాబు కృతజ్ఞతలు తెలిపారు. రానున్నది జనసేన ప్రభుత్వం అనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి పార్టీని బలోపేతం చేసేందుకు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## మహా ధర్నాను భగ్నం చేసిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తూ విభజన చట్టాన్ని అమలు చేయకపోయినా, ప్రత్యేక హొదా 10 సంవత్సరాలు ఇస్తామని చెప్పి మాట మార్చి పరిశ్రమలు ఆంధ్రాకు రాకుండా చేసినా, పోలవరం నిధులు ఇవ్వకుండా, నిర్వాసితుల సమస్య మాకు సంబంధం లేదని కుండబద్దలు కొట్టినా, జీఎస్టీ నిధులు విడుదల సందర్భంగా స్థానిక సంస్థల్లో పన్నులు పెంచాలని కండిషన్లు పెడుతున్నా, ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేస్తున్నా ముఖ్యమంత్రికి పట్టడం లేదన్నారు. దేశవ్యాప్తంగా ప్రజల, కార్మికుల, రైతాంగ సమస్యలకు కారణమవుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తుంటే జగన్ ప్రభుత్వం భుజాలు తడుముకుంటూ ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గు చేటు అన్నారు. మోడీ విధానాలనే జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలుచేస్తూ షెడ్యూల్ పరిశ్రమల్లో కార్మికుల వేతనాలు 15 ఏళ్లనుండి సవరించకుండా అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికుల కష్టంతో పోగేసుకున్న రూ. 2వేల కోట్లు వాడేసుకుని, కార్మికులకు ఇచ్చే సంక్షేమ పథకాలు నిలుపుదల చేసారన్నారు. ఇందుకు ఫలితం 2024 ఎన్నికల్లో మోడీ, జగన్ జోడి ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్మికులు, ఉద్యోగులు ఎడతెరిపిలేని పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.

పోలీసులు అరెస్టు చేసిన వారిలో సిఐటియు జిల్లా కోశాధికారి మలక రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కే సత్తిరాజు, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, నర్ల ఈశ్వరి, రొంగల ఈశ్వరరావు, నక్కెళ్ళ శ్రీను, టి. రాజా, సురేష్ ఇజ్రాయిల్, షేక్ పద్మ, న్యూ క్వారీ వర్కర్స్ యూనియన్ కాకినాడ నగర ప్రధాన కార్యదర్శి అల్లాడి సూరిబాబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కేశవరపు అప్పలరాజు, బొబ్బిలి శ్రీనివాసు, ఏఐసీసీటియు నాయకులు నరసరాజు, నాగమణి, పట్టణ నాయకులు నాగేశ్వరరావు, ఐ.ఎన్.టి.యు.సి జిల్లా నాయకులు నరసింహులు, పి.ఏసేపు, డి.శివకోటి, ఐఎఫ్టియు నాయకులు శ్రీపాదం సత్తిబాబు, దుర్గారావు తదితరులు ఉన్నారు.

## ఒమ్మంగిలో నా భూమి-నాదేశం కార్యక్రమం




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గ్రామంలో నా భూమి-నా దేశం కార్యక్రమంలో భాగంగా శిలాఫలకం ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం మొక్కలు నాటి దేశభక్తి చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, ఎంపిడిఓ కుమార్ బాబు, ఏపీవో నాయుడు, మండల జెసీఎస్ ఇంఛార్జి రామిశెట్టి చిన్నబాబు, వైస్ ఎంపీపీ బంక్ శ్రీను, సర్పంచ్ తుమ్మల భవానీ, వైస్సార్సీపీ నాయకులు మామిడి నరసింహమూర్తి, రామిశెట్టి నాని, కొప్పన గంగారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేరు కృష్ణ, వెంకన్నబాబు, పినిశెట్టి ప్రకాష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## వాహనాలకు తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు....



గోకవరం ఆగస్ట్ 9 ప్రజా పాలనమండల కేంద్రం గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో డిపో మేనేజర్ రామన్న దొర ఆధ్వర్యంలో బుధవారం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాధికదేవి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మోటార్ వెహికల్ కి సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్లు తనిఖీల్లో భాగంగా సుమారు 50 కి పైగానే పరిశీలించగా అందులో ఫిట్నెస్ సర్టిఫికెట్లు సక్రమంగా లేని 4 వాహనాలకు 4 కేసులు .మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాధికదేవి పెట్టారని గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ రామన్న దొర తెలిపారు. మీ వాహనాలకు సక్రమంగా ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకపోతే కేసులు పెట్టి ఫైన్లు వేయడం జరుగుతుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాధిక దేవి అన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ రామన్న దొర ఆధ్వర్యంలో ప్రతి నెల మండలంలో మూడు నాలుగు సార్లు స్పెషల్ డ్రైవ్ ఉంటాయని ఈ డ్రైవ్ లో మోటార్ వెహికల్ అధికారులు ఆర్టీసీ అధికారులు ఉంటారని డిపో మేనేజర్ రామన్న దొర తెలిపారు...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 10, ఆగష్టు 2023

# మసకబారిన మానవత్వం

మణిపూర్‌లో ఇద్దరూ గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి, ఆపై అత్యాచారం చేసిన సంఘటన యావత్తు దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటన జరిగిన రెండు నెలల తర్వాత బయటకు వచ్చింది. బాధిత మహిళలు చెప్పినదాని ప్రకారం పోలీసులు కూడా అల్లరిమూకలకు పూర్తిగా సహకరించారు. జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. మే 3న అల్లర్లు మొదలైతే, 29న కేంద్ర హోంమంత్రి అమిత్ షా మణిపూర్ వెళ్లారు. అంటే కేంద్రం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మెజారిటీ ప్రజలైన మెయితీలకు మైనారిటీ ప్రజలైన కుకీ, నాగ, జోమి తెగల మధ్య చర్చలకు ఎంత మాత్రం ఆస్కారం లేనివిధంగా విపరీతమైన దాడులు, గృహ దహనాలు జరిగాయి. మెయితీ, కుకీ,నాగ తెగల మధ్యదాడుల్లో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అనేక చర్చిలు ధ్వంసమయ్యాయి. వేల సంఖ్యలో ప్రజలు శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. హింస ప్రబలటానికి కారణమయ్యే తప్పుడు సమాచారం సామాజిక మాధ్యమాల ద్వారా విపరీతంగా ప్రచారమైంది. దీనికి కొన్ని మత శక్తులు ఇతోధికంగా తోడ్పడ్డాయి. చారిత్రకంగా మెజారిటీ ప్రజలకు అన్యాయం జరిగిందని, మైనారిటీల వల్లే మెజారిటీ ప్రజల సంస్కృతి నాశనమైపోతున్నదని, త్వరలో మైనారిటీలు మెజారిటీలుగా రూపొందుతారన్న విష ప్రచారం పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఒక సమూహం మగవారు మరొక సమూహం ఆడవారిపై లైంగికదాడి చేశారనే ఫేక్ న్యూస్ వ్యాప్తితో ఒక దుండగ మూక కుకీ స్త్రీలను వివస్త్రలను చేసి, ఊరేగించి అత్యాచారం చేసింది. ఈ ఘోరానికి పాల్పడ్డవారు ప్రస్తుతం అరెస్టు అయినప్పటికీ ఇటువంటి పరిస్థితి సృష్టించి, తమ రాజకీయ పబ్బం గడుపుకొనే వారే అసలు నేరస్థులు. వారికే కఠినమైన శిక్ష పడాలి. ఈశాన్య రాష్ట్రాల సామాజిక జీవనం దాని భౌగోళిక స్వరూపం లాగే, మిగతా ప్రాంతాల సామాజిక జీవనం కన్నా భిన్నంగా ఉంటుంది. మణిపూర్‌లో తొంభై శాతం కొండలు, పదిశాతం మాత్రమే చదునుగా ఉండే లోయ ప్రాంతం. ఇక్కడ మెయితీలు, గిరిజనులైన నాగ, కుకీ, జోమీ తెగలు ప్రధానమైనవి. నాగ, కుకీ తెగల జనాభా 35 శాతం. కాగా వీళ్లలో ఎక్కువ మంది క్రైస్తవులు. ఇక్కడ 65 శాతం ఉన్న మెయితీలు, పది శాతం ఉన్న లోయ ప్రాంతంలో ఉన్నారు. వీరిలో హిందువులు, కొంతమంది ముస్లింలు కూడా ఉన్నారు. ఈ రెండు సమూహాల మధ్య చారిత్రకంగా కొన్ని విభేదాలున్నప్పటికీ వాటిని అవకాశవాద, విభజన రాజకీయాలకు వాడుకున్నది మాత్రం పాలకులే. ప్రస్తుత హింసకు తక్షణ కారణాలు రెండు. మొదటిది మణిపూర్‌లో అడవులను సంరక్షించే నెపంతో బీరెన్ సింగ్ ప్రభుత్వం కొండల్లో నివసించే కుకీ తెగలున్న గ్రామాలను ఖాళీ చేయించింది. ఆ ప్రాంతాలను రక్షిత అటవీ ప్రాంతాలుగా ప్రకటించింది. బీజేపీ ప్రభుత్వంతో ఉన్న కుకీ ఎత్నిక్ గ్రూప్ కూడా దీన్ని సమర్థించింది. అయితే ఈ చర్యను నిరసిస్తూ గిరిజనుల ఆధ్వర్యంలో ఒక శాంతియుత ర్యాలీ జరిగింది. ప్రభుత్వం మాత్రం ఆ గ్రామస్థులు అడవిని ఆక్రమించి గంజాయి సాగుచేస్తున్నారని తెలిపింది. ఇదిలా ఉంటే చూరాచాందిపూర్ జిల్లాలో ఏప్రిల్ 28న సీఎం వీరేంద్ర సింగ్ ఒక ఓపెన్ జిమ్ ప్రారంభించవలసి ఉన్నది. అయితే గిరిజనులను అడవుల నుంచి ఖాళీ చేయించడాన్ని, అడవుల సర్వేను, ఇంకా చర్చిల విధ్వంసాన్ని నిరసిస్తూ గిరిజన నాయకుల ఫోరం అదే రోజు చూరాచాందిపూర్ బందుకు పిలుపునిచ్చింది. అదే రోజు వీరేంద్రసింగ్ ప్రారంభించాల్సిన జిమ్‌కు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీనితో గొడవ పెద్దదైంది. జిల్లాలో ఐదు రోజులపాటు కర్ఫ్యూ విధించడమే కాకుండా ఇంటర్నెట్ సేవలను కూడా ప్రభుత్వం నిలిపివేసింది. ఇక రెండవ కారణం ఏమిటంటే..పదేండ్ల క్రితమే మెయితీలు తమను ఎస్టీలుగా గుర్తించాలని కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖకు, ఎస్టీ కమిషన్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. దాన్ని ఆసరాగా తీసుకొని కేంద్ర ఎస్టీ కమిషన్ ప్రస్తుత మెయితీల ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితిగతులను తెలియజేస్తూ ఒక నివేదికను సమర్పించమని నాటి ప్రభుత్వాన్ని కోరింది. కానీ ప్రభు త్వం పట్టించుకోలేదు. దీంతో మెయితీలు హైకోర్టును ఆశ్రయించారు. వెంటనే ఆ పని పూర్తి చేయాలని కోర్టు ఆదేశించింది. అయితే కుకీలను అడవుల నుంచి ఖాళీ చేయించటం, మెయితీలను గిరిజనులుగా గుర్తిస్తారన్న వార్త ప్రబలటంతో కుకీ, నాగ, జోమి తెగల్లో భయాందోళనలు నెలకొన్నాయి. దీంతో మే 3న కోర్టు ఆదేశాలను నిరసిస్తూ కుకీ విద్యార్థులు నిరసన ప్రదర్శన చేశారు. ఆ రోజు నుంచే దాడులు మొదలయ్యాయి. తమ సంస్కృతిని రక్షించుకోవడానికి ఎస్టీ రిజర్వేషన్ కావాలని, మయన్మార్, బంగ్లాదేశ్‌ల నుంచి వచ్చిన వారి వల్ల తమ సంస్కృతికి నష్టం జరుగుతుందని మెయితీల ఆరోపణ. దీనికి తోడు మెయితీలు వేల ఏండ్లుగా హిందువులని, నాగలు, కుకీలు ముస్లింలు, క్రైస్తవులనీ వారి వల్ల సంస్కృతి దెబ్బతింటుందని ప్రచారం సాగింది. ఇది ఘర్షణను పెంచింది. మణిపూర్ హైకోర్టు ఆదేశంతో మిగిలిన అవకాశాలు కూడా తమకు ఉండవని కుకీ, నాగలు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళన హింసాత్మకమైంది. నిజానికి ఇదంతా కేవలం మెయితీలు భూమ్మీద హక్కు సాధించేందుకు చేస్తున్న ప్రయత్నమే. దీనికి కారణమేమంటే మణిపూర్ అటవీ ప్రాంతంలో లైమ్ స్టోన్, క్రోమైట్, నికెల్, కాపర్ అజురైట్, మ్యాగ్నటైట్ వంటి ఖనిజాలు భారీ ఎత్తున ఉన్నట్టుగా కనుగొనబడింది. ఒక్క లైమ్ స్టోన్ నిల్వనే రెండు కోట్ల టన్నుల వరకు ఉన్నట్టుగా జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అంచనా వేసింది. దీన్ని తవ్వి తీసేందుకు బీజేపీ ప్రభుత్వాలు ప్రైవేటు కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నా యి. అయితే ఆదివాసీ చట్టాల ప్రకారం షెడ్యూల్డ్ ఏరియాలోని భూమిని ప్రైవేటు కంపెనీలకు అప్పచెప్పటం అంత సులువు కాదు. కనుక మెయితీలకు ఎస్టీ హోదా ఇచ్చి ఆ భూములపై నియంత్రణ సంపాదించాలన్నది ప్రభుత్వ ఎత్తుగడ. తద్వారా కార్పొరేట్లకు భూమిని అప్పగించాలన్న కుట్ర ఇందులో దాగి ఉన్నది. పాలకుల స్వప్రయోజనాలు ఇలా ఉండగా వారి వికృత క్రీడలో పావులైన మెయితీలు, కుకీల మధ్య భారీ స్థాయిలో జరిగిన మారణకాండకు భారతదేశం సిగ్గుతో తలదించుకోవలసి వస్తున్నది. ఇది కచ్చితంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి పన్నిన పన్నాగమే!

# జెండా పండగ నాడు సగటు మనిషి ఆలోచనలు

సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా ? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు ? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ?స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే వేళ సగటు పౌరుడి మనసులో వుండే ఆలోచనలేమిటి? సాధారణ భారతీయుడు ఈ రోజును పండగగానే చూస్తున్నాడా? మనసు నిండా దేశభక్తి నిండి వుందా? ప్రధాన మంత్రి ఎర్ర కోట నుంచి హావభావాలతో చేసే ప్రసంగం సగటు పౌరుడికి అర్థమవుతుందా లేక ఊకదంపుడు ఉపన్యాసంగానే మిగిలిపోతుందా? సగటు పౌరుడు అంటే ఎవరు? ఎవరి మొఖానా సగటు పౌరుడు అని రాసి వుండదు. మీరు, నేను అందరం సగటు పౌరులమే (పండితులైనా, పామరులైనా, కిసాన్ అయినా, జవాన్ అయినా, ఆఫీసరైనా, గుమాస్తా అయినా). సంపాదనలో తారతమ్యాలు వుండొచ్చు. జీవన విధానంలో మార్పులు వుండవచ్చు. కానీ అందరం సామాన్య మనుషులమే. అందరి ఆశలు, ఆకాంక్షలు దాదాపుగా ఒకటే. అది ఎవరి స్థాయికి తగ్గట్టు వారు మెరుగైన జీవితం కోసం పడే ఆరాటం, చేసే పోరాటం. అదే జీవన తరంగం. కొద్ది మంది ఈ పోరాటంలో నెగ్గుతారు, కోట్లాదిమంది ఈ ఆరాటంతోనే అశువులు బాస్తున్నారు. మన దేశంలో జీవితాన్ని చాలా వరకు ప్రభుత్వమే శాసిస్తుంది. అభివృద్ధి కుంటుపడ కుండా, సంక్షేమ కార్యక్రమాలు అమలు చెయ్యటమే ప్రధాన ధ్యేయంగా చెబుతుంది ప్రభుత్వం. సంక్షేమం అంటే ప్రభుత్వానికి పెద్ద పాత్ర ఉందని అర్థం. సంక్షేమం అనగానే మనకి గుర్తొచ్చేది బడుగు బలహీన వర్గాల ప్రజలు. ప్రజలందరి సంక్షేమం ప్రభుత్వ ధ్యేయమే అయినా సంక్షేమం అనగానే సమాజంలో అట్టడుగు వర్గాల వారే మొదటి ధ్యేయం. ఈ వర్గాలవారికి కనీస అవసరాలు తీర్చుకునే శక్తి ఉండదు. ఎందుకంటే వీరు కడు పేదరికంలో బతుకు బండిని నెట్టుకొస్తుంటారు. చదువు వుండదు, ఆస్తిపాస్తులు వీరు ఎరుగరు. కడుపు నిండా తిండి, ఒంటి నిండా బట్ట, తల దాచుకోవటానికి నీడ అనేవి సమాజంలో అట్టడుగు వర్గాల వారికి నెరవేరని కనీస కోరికలు. ఏ ప్రభుత్వమైనా వీరి సంక్షేమానికే పాటుపడుతున్నామనీ, వీరి అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని చెబుతుంది. కానీ అది ఆచరణలో ఏ మాత్రం సాధ్యమైంది, ఎంత మందికి చేయూతనిచ్చింది ?స్వతంత్ర దినోత్సవం నాడు పొద్దున్నే ప్రధాన మంత్రి ఎర్ర కోట మీద నుంచి దేశ ప్రజలనుద్దేశించి రాచరికాన్ని తలపించే రీతిలో ఉపన్యసిస్తారు. దేశం సాధించిన ప్రగతి, సాధించవలసిన లక్ష్యాలు, ఎదుర్కొంటున్న సమస్యల మీద మాట్లాడతారు. తన సారథ్యంలో ప్రభుత్వం సాధించిన ఘనత గురించి గొప్పగా చెబుతారు. కానీ ఈ ఉపన్యాసంతో ఎంతమంది కనెక్ట్ అవుతారు? సాధారణ పౌరుడు ఏమి ఆలోచిస్తాడు? మన స్వతంత్ర సమరయోధులు చేసిన త్యాగాలా? ప్రధాని చెప్తున్న ప్రగతా? దేశం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లా? నిత్య జీవితంలో ఎదురయ్యే ఇక్కట్లా? సామాన్య మనిషి ఆశలు, ఆకాంక్షలు పాలకులకు అర్థమవుతాయా? తన అభిప్రాయాలు పాలకులకు తెలిపే అవకాశం సగటు మనిషికి వుందా? తన వేదన ఎవరికి నివేదన చేయగలడు? తన ఆవేదనను ఎవరు ఆలకిస్తారు? తన మనోవేదనను ఎవరు తీరుస్తారు ? ఎర్ర కోట నుంచి ప్రధాని వల్లె వేసే గణాంకాలతో నిండిన ప్రగతి కబుర్లు, భావోద్వేగంతో చెప్పే అభివృద్ధి కథలకు, సగటు మనిషి జీవితానికి ఏమైనా సంబంధం వుందా? ప్రభుత్వ ప్రకటనల్లో, ప్రధానమంత్రి ఉపన్యాసంలో పేర్కొనే వృద్ధి రేటుతో సగటు మనిషి జీవితం మెరుగుపడిందా? ఇవి చాలామందిని వేధిస్తున్న ప్రశ్నలు. దీనికి ఎవరు సమాధానం ఇవ్వగలరు? వృద్ధి



రేటు పెరగటంతో సగటు మనిషి జీవనంలో గణనీయమైన మార్పులు వచ్చాయి? ఇది చదువుకున్నవారికీ అర్థంగాని ప్రశ్న. ఏమి చదివుకున్నారో చెప్పని నాయకులకు ఏం అర్థమవుతుంది వృద్ధి రేటు కథ? మనం సాధించామని చెబుతున్న ప్రగతితో సామాన్యుడిలో రేపటి గురించిన అభద్రత తగ్గిందా? మనం సాధించిన అభివృద్ధితో నేడు సగటు మనిషి అన్నంలో టొమాటో పప్పు తినగలుగుతున్నాడా? ప్రగతి అంకెలు, వృద్ధి రేటు కథలూ ప్రజలకు అర్థం కాకపోవటానికి అసలు కారణం ఆ కథలు నిజ జీవితానికి కడు దూరంగా వుండటమే ! మనం స్వతంత్ర దేశంగా అభివృద్ధి చెందలేదని కాదు ఇక్కడ వాదన. స్వతంత్రం వచ్చిన నాటికి నేటికీ మన దేశ స్థితిగతుల్లో గణనీయమైన మార్పు వచ్చిన మాట కాదనలేని నిజం. నదులకు ఆనకట్టలు కడుతున్నాము, విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాము, వ్యవసాయానికి సాగునీరు అందిస్తున్నాము. దేశంలో చాలా వరకు విద్యుత్ సదుపాయం విస్తరించింది. ఒకనాడు సంపన్నుల ఇంట వుండే వంటగ్యాస్ ఇప్పుడు అందరికీ అందుబాటులో వుంది (బండ ఖరీదు బండెడు భారంగా మారింది. అది వేరే విషయం). జాతీయ రహదారులను అభివృద్ధి చేసుకున్నాము. రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నాము. రాజధాని, శతాబ్ది, వందే భారత్ లాంటి అధునాతన రైళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నడుపుతున్నాం. విమానాశ్రయాలు కడుతున్నాం. అంతరిక్షంలోకి విదేశాల ఉపగ్రహాలను కూడా పంపే స్థాయికి ఎదిగాం. చందమామ మీద కాలు మోపాలని ఆశపడుతున్నాం. ఇంటర్నెట్ వాడుతున్నాం, ప్రపంచంలో ఏ మూల ఏం జరుగుతున్నదో ఇట్టే తెలుసుకోగలుగుతున్నాం. నేడు ప్రపంచం మన వాణి వింటుంది. ఇది గర్వించదగ్గ ప్రగతి. సందేహం లేదు. కానీ, ఇది స్వతంత్రం వచ్చినప్పటి నుంచి అన్ని ప్రభుత్వాల సమిష్టి కృషి ఫలితం. చరిత్ర ఘనతను విస్మరించేవారు ఘనమైన చరిత్రను సృష్టించలేరన్నది చారిత్రక సత్యం. మనం సాధించిన ప్రగతి సమాజంలోని అట్టడుగు వర్గాలైన రిక్షా కార్మికుడు, రోడ్డు పక్కన కూరగాయలు అమ్ముకునే చిరు వ్యాపారి, నాలుగు ఇళ్లలో పాచి పని చేస్తే గానీ జరగుబాటు లేని 'పనిమనిషి', మురికివాడలో బతికే జీవి, రెక్కాడితేగాని డొక్కాడని వ్యవసాయ కూలీ లాంటి కోట్లాది మంది ప్రజల జీవితాలను ఏ విధంగా ప్రభావితం చేయగలిగింది? ఈ ప్రశ్నకు సంతృప్తికరమైన సమాధానం లేదు. మన ప్రగతి ఫలాలు అట్టడుగు వర్గాలకు అందటం లేదన్న విషయాన్ని మనం అంగీకరించాలి. ముందు సమస్య ఉందని ఒప్పుకుంటేనేగదా సమస్యకు పరిష్కారం వెతకగలం. మనం సాధించిన అభివృద్ధి కొన్ని వర్గాలకే పరిమితమైంది. అన్ని వర్గాలవారికి ప్రగతి ఫలాలు అందించటంలో మనం విఫలమయ్యామని ఒప్పుకోవాలి. మనం మాట్లాడుకుంటున్న అట్టడుగు వర్గాల ప్రజలు వందే భారత్ రైలు ఎక్కగలరా? విమానాశ్రయం దరిదాపులకు పోగలరా? జాతీయ రహదారుల్లో కార్ల మీద తిరగగలరా? వీరికి ఆధునిక వైద్యం అందుబాటులో ఉందా? ఆధునిక విద్య అందుబాటులో ఉందా? విద్య వలన దిగువ మధ్య తరగతి వారు కొందరు మధ్య తరగతిలో కలిసిపోయారు, మధ్య తరగతివారు కొందరు ఎగువ మధ్య తరగతిలో కలిసిపోయారు, ఎగువ మధ్యతరగతి వారు కొందరు సంపన్నుల్లో కలిసిపోయారు, సంపన్నుల్లో కొందరు బ్యాంకులను మోసం చేసి దేశం వదిలి పారిపోయారు! మరి కొందరు దేశంలోనే వుండి కేంద్రంలో అధికార పార్టీలో చేరి వారి నేరాలను కడిగేసుకున్నారు! ఇదే కదా మన ప్రగతి కథ! విద్య వలన అట్టడుగు వర్గాలు ఇంకా తమ స్థితిగతులను మార్చుకోలేక పోతున్నాయి. మరి, అట్టడుగు వర్గాలకు చెందిన కోట్లాదిమంది జనులు ప్రభుత్వ ప్రగతి నివేదికలతో ఏ విధంగా కనెక్ట్ అవుతారు? అధికారులు పేదలను సంప్రదించకుండా, పేదలతో నిమిత్తం లేకుండా పేదరిక నిర్మూలన కోసం ఎక్కడో దూరాన ఏసీ గదుల్లో కూర్చొని పథకాలు రచిస్తుంటే పేదరికాన్ని ఎలా ఓడించగలం? నిజానికి, సమాజంలో పేదరికం ఉండటం పాలకులకు అవసరం. పేదరికం ఉంటేనేగదా దానిని నిర్మూలించేది? మన పాలకులకు పేదరికాన్ని కాపాడటం చాలా అవసరం ! అట్టడుగు వర్గాలవారి అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు రూపొందించామని అదేపనిగా చెబుతారు నాయకులు, అధికారులు. కానీ ఈ పథకాలకూ వీటిని ఉద్దేశించిన ప్రజలకు మధ్య ఎంతో అంతరం వుంది. దీన్ని పూడ్చలేక పోతున్నాము. దానికి కారణం పథకాలను రూపొందించేవారికి లబ్ధిదారుల అవసరాల పట్ల అవగాహన లేకపోవటమే. మన సమస్యలు అన్నిటికీ ఐఏఎస్ అధికారులే పరిష్కారం అనే ఆలోచన నుంచి బయటపడలేకపోతున్నాము. దానికి సమాధానం లేక విరుగుడుగా ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బు వెదజల్లుతున్నాము. కొన్ని రాష్ట్రాల చట్ట సభలకు మరి కొద్ది రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఆ తరువాత వచ్చే ఏడాది మొదటి సగభాగంలో పార్లమెంటుకు కూడా ఎన్నికలు వస్తాయి. డబ్బు పంపిణీ చేసే పండగ సీజను. ఇది హామీల సీజను కూడా. నది లేకపోయినా బ్రిడ్జి నిర్మిస్తామని హామీలు గుప్పించేవి రాబోయే రోజులు. పోయిన సారి ఎన్నికలప్పుడు ఏం హామీలిచ్చారు, వాటిని ఏ మేరకు నెరవేర్చారు, ఇప్పుడు ఇచ్చే హామీలు నెరవేర్చటానికి వీలైనవా లేక స్వర్గానికి నిచ్చెనలేసే విధంగా ఉన్నాయా అని నిశితంగా పరిశీలించాల్సిన చైతన్యం మనకు ఉండాల్సిన సమయమిది. అందుకే ప్రజాస్వామ్యంలో ఎన్నికల సమయం ప్రజలకు చాలా కీలకం. ఇప్పుడు గనక మనం జాగ్రత్త వహించకపోతే వచ్చే ఐదేళ్ళు నోరు మెదిపే అవకాశముండదు. ఎందుకంటే మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజలు నేతలను నిలదీసి అడగగలిగేది ఎన్నికలప్పుడే. ఓటును అమ్ముకుంటే నిలదీసి అడిగే నైతిక హక్కు వుండదు. ఐదు వేళ్లతో ఐదేళ్లు నోటికి తాళం వేసుకోవాల్సిందే ! మనకి ప్రజాస్వామ్యం కొత్త. రాజ్యాంగ పాలన కొత్త. రాజ్యాంగం, హక్కులు, బాధ్యతల గురించి లోతైన అవగాహన లేదు మనకు. పుట్టుకతోనే వివక్షను వారసత్వపు బహుమతిగా పొందే వ్యవస్థ మనది. మనిషిని మనిషిగా గౌరవించి, బాధ్యతలు తెలుసుకొని, హక్కులను, కాపాడుకుంటామో అప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన పండగ. మన ప్రజాస్వామ్యంలో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అంతరం తగ్గుతుంది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయి. ప్రజలు స్వతంత్ర దినోత్సవ వేడుకలు, గణతంత్ర దినోత్సవ వేడుకలకు నిండు మనసుతో సులభంగా కనెక్ట్ అవుతారు. మనలో జాతీయతా వాదాన్ని బలపరచటానికి, ప్రపంచంలో మనం గౌరవప్రదమైన స్థానం పొందటానికి ఇదే సరైన మార్గం. అంతేగానీ ప్రజలు పేదరికం నుంచి బయట పడాలని కోరుతుంటే పాలకులేమో అయోధ్యలో మందిరం నిర్మిస్తాం, ఆర్టికల్ 370ని రద్దు చేశాం, ఏకరూప పౌర స్మృతిని తెస్తాం, హిందీని బలవంతంగా నేర్పుతాం...అనేది వితండవాదం. ఇవి అనుత్పాదక అంశాలు. వీటివలన ఎవరి కడుపూ నిండదు. ఈ ఉన్మాదంతో జాతీయతా భావం బలపడుతుందా, పలచబడుతుం దా? ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది. భారత్ అనేది ఒక వైవిధ్య భరితమైన భావన. విభిన్న జీవన విధానాలు విలసిల్లుతున్న ఈ భరత భూమి మీద రాజ్య విధానం ఎవరి గౌరవానికీ భంగం కలిగేలా వుండదు అన్న విశ్వాసాన్ని ప్రజల్లో నింపడం చాలా అవసరం. అప్పుడే మనం ఒక జాతిగా ఐకమత్యంతో ముందుకెళతాం. కానీ పాలకులు దీన్ని అర్థం చేసుకోవటం లేదు. ఈ సత్యాన్ని అర్థం చేసుకోవటంలోనే వుంది ప్రజాస్వామ్యానికి అర్థం, పరమార్థం. అప్పుడే మువ్వన్నెల జండాకి గౌరవం, జాతికి గర్వం. ఇదే నేడు సగటు మనిషి మదిలో మెదిలే ఆలోచన. ఈ వ్యాసానికి నేపథ్యం కూడా సగటు మనిషి ఆలోచనలే.

# చరిత్రలో నీదో పేజిని తూటా తో దిగ్గొట్టినవ్...పో!

పోతూ పోతూ... గద్దర్ అన్న!
శవాన్ని పార్థివదేహాన్ని చేసి పోయావ్.. పో!
పోతూ పోతూ... గద్దర్ అన్న!
సీఎం ను నీ ఇంటి సందులకు
రప్పించినవ్..పో!
పోతూ పోతూ... గద్దర్ అన్న!
కలవరు అనుకున్న మాల మాదిగలను
నీకోసం కలిసి నడిపించినవ్..పో!
పోతూ పోతూ... గద్దర్ అన్న!
దళిత నాయకులను అంటీ ముట్టని
మీడియాలను వరుసగా 7-8 గడియలు
లైవ్ లో నిలబెట్టించినవ్.. పో!
పోతూ పోతూ... గద్దర్ అన్న!
నీ దేహంలో దాగున్న తూటాను 3 రౌండ్ల
తూటాలతో బెదరగొట్టించినవ్...పో!
పోతూ పోతూ... గద్దర్ అన్న!
నీ అభిమానుల ఓటు ఘాటు ఎంతో
చూపించినవ్..పో!
పోతూ పోతూ... గద్దర్ అన్న!
నీ చివరి పాట, నీకోసం నువ్వే
రాసుకున్నావ్... చూడూ..
ఓ గద్దర్ అన్న! నీకోసం పాట రాసే
దమ్మున్న వాగ్గేయ కారుడు లేడని
నిరూపించినవ్.. పో!
పోతూ పోతూ... ఓ గద్దర్ అన్నా!
పోతే పది మందయినా మన పాడి
మోయడానికి పోటీ పడాలే అన్నట్లు
చెప్పినవ్...పో!
పోతూ పోతూ... గద్దర్ అన్న!
చరిత్రలో నీదో పేజీని తుటా తో



దిగ్గొట్టినవ్...పో!
జై భీమ్ గద్దర్ అన్న... నువ్వెక్కడున్నా
చల్లగా ఉండాలి గద్దర్ అన్నా!

- సంధ్య వందికోళ్ళ

## డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవు: డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు



నూజివీడు, ఆగస్టు 09, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడులో హెూటళ్ళపై బుధవారం దాడులు చేసి 15 సిలిండర్లను స్వాధీనం చేసుకొని, 7 కేసులు నవెూదు చేసినట్లు డిప్యూటీ తహసిల్దార్ జి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ వినియోగంలోని వంట గ్యాస్ సిలిండర్లను వ్యాపారాలకు వినియోగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి సమాచారం తమకు అందించాలని ప్రజలను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం సబ్సిడీలు అందిస్తూ గృహ వినియోగానికి వంట గ్యాస్ సిలిండర్లను అందిస్తుంటే... కొందరు స్వార్థపరులు వ్యాపారాలకు వినియోగించి దుర్వినియోగం చేస్తున్నారని డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వరరావు అన్నారు. చట్ట ప్రకారం వ్యాపార రంగంలో గృహ వినియోగంలోని వంట గ్యాస్ సిలిండర్ల వినియోగించడం నేరమని స్పష్టం చేశారు. హెూటళ్ళు, ఇతర వ్యాపార రంగాలలో సబ్సిడీపై అందించే వంట గ్యాస్ సిలిండర్ల వినియోగంపై జరిమానాలు, శిక్షలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం వంటగ్యాస్ సిలిండర్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## వాహన చోదకులకు అవగాహన



నూజివీడు, ఆగస్టు 09, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు పట్టణంలోని చిన్న గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వాహన చోదకులకు బుధవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పట్టణ సీఐ ఎం వివిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ లైసెన్సు లేనిదే వాహనం నడప రాదని చెప్పారు. మైనారిటీ తీరకుండా వాహనం నడిపితే వాహన యజమాని, వాహనం నడిపిన వారి తల్లిదండ్రులు కఠిన శిక్షలు అనుభవించక తప్పదని హెచ్చరించారు. వాహనం నడిపే సందర్భంలో ఇన్సూరెన్స్, సి బుక్, లైసెన్స్ వంటి అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలో పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని తెలిపారు.రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ఫోన్ విత్ డ్రైవింగ్ వంటివి ఎంతో ప్రమాదకరమని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రాణ రక్షణ కవచంగా హెల్మెట్ నిలుస్తుందని సోదాహరణంగా వివరించారు.

## ఎండోమెంట్ అధికారులు తీరు మార్చుకోవాలి



గోకవరం ఆగస్టు 9 ప్రజా పాలనరంపఎర్రంపాలెం గ్రామంలో మిగిలి ఉన్న 31 ఎకరాల సుందరమ్మ సత్రం భూములను బహిరంగ వేలం పాటలు నిర్వహించాలని డిమాండ్ మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దళిత బలహీన వర్గాల ప్రజలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ రంప ఎర్రం పాలెం గ్రామంలో ఉన్న సుందరమ్మ సత్రం భూములు సుమారు 67 ఎకరాలకు మొదట దఫా బహిరంగ వేలం పాటలు నిర్వహించారని, ఇంకా మిగిలి ఉన్న 15 ఎకరాలు మరియు వేలంపాటలో పాట తగ్గించుకుని డబ్బులు కట్టలేక వదిలేసిన 16 ఎకరాలు మొత్తం 31 ఎకరానికి పాటలు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తామని చెప్పారు కానీ, నాటినుండి సుమారు రెండు నెలల గడుస్తున్న నేటికీ ఆ భూములకు వేలంపాటలు నిర్వహించడంలో ఎండోమెంట్ అధికారులు నిమ్మకు నీరేత్తిన్నట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వేలం పాటలలో ఎవరెవరు ఎంత చెల్లించారో తెలపకపోవడం పై కొన్ని అనుమానాలు వస్తున్నాయన్నారు.తక్షణమే మిగిలిన సుందరమ్మ సత్రం భూములకు బహిరంగ వేలం పాటలు నిర్వహించాలని, డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం డివిజన్ కార్యదర్శి సురేష్ మరియు గ్రామస్తులు గోలి ముసలయ్య,వడ్లపాటి చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సుబ్రమణ్య స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి జిల్లా, పాకాల మండలం, (ప్రజాపాలన న్యూస్): 75వ ఆడికృత్తిక మహెూత్సవం సందర్భం.. పాకాల మండలం ఊట్లవారిపల్లి ఆనందగిరి క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి వారికి బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తనయుడు, 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు. పాలకమండలి సభ్యులు, పట్టువస్త్రాలతో ఊరేగింపుగా మెట్ల మార్గం గుండా ఆలయానికి చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులకు పట్టు వస్త్రాలు, పండ్లు, పూలు, పూల మాలలు, కొబ్బరికాయలు తదితర పూజా సామాగ్రిని అందజేసిన మోహిత్ రెడ్డి. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేద ఆశీర్వచనం చేసిన వేద పండితులు. మోహిత్ రెడ్డిని ఘనంగా సన్మానించిన పాలకమండలి ఛైర్మెన్, సభ్యులు, అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఆలయ అవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు వడ్డించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, ఏటా ఆలయ పాలకమండలి, సిబ్బందికి ఆడికృత్తిక సందర్భంగా దుస్తులు అందిచడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడు కూడా దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. ఆడికృత్తిక బ్రహ్మోత్సవ సందర్భంగా ఆలయ పరిసరాల్లో చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఆలయం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి. బీపీ పరీక్షలు చేయించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ పాలకమండలి, పోలీస్, వివిధ శాఖలకు సూచించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ మహాసముద్రం పట్టాభి రెడ్డి, సభ్యులు ఎం యోగానంద ఆచారి, జే బాబు రెడ్డి, ఈ లోకనాథం, టి రేవతి, పి మాధవి, జి మమత, హెచ్ఎం కృష్ణమూర్తి శర్మ ఎక్స్ అఫీషియో సభ్యులు, జెడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, , ఊట్లవారిపల్లి సర్పంచ్ గౌరీ శంకర్ రాజు, పాకాల మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు నరేష్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు మరియు ఎంపీటీసీలు సర్పంచులు వివిధ విభాగాల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## మీరు ఇబ్బందీ పడవద్దు....ప్రజలను ఇబ్బందీ పెట్టవద్దు..



పల్నాడు జిల్లా .నరసరావుపేట . ఆగస్టు 9 (ప్రజాపాలన ప్రతినిధి.): మీరు ఇబ్బంది పడవద్దు ప్రజల ఇబ్బంది పెట్టొద్దని నరసరావుపేట డిఎస్పి కేవీ మహేష్ అన్నారు.స్థానిక అర్.టి.సి బస్ స్టాండ్ వద్ద మార్కెట్ యార్డ్ కు సంబంధించిన దుకాణదారులను లబ్ది లబ్ధిదారులతో డిఎస్పి మాట్లాడారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేష్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాల వల్ల ప్రజలు చాలా ఇబ్బందీ పడుతున్నార ని , మీకు ప్రభుత్వం మంజూరు చేసిన దుకాణాల కంటే కూడా చాలా ముందుకు వచ్చారు.టౌన్ ప్లానింగ్ అదికారులు ఇచ్చిన సమాచరం తో మాత్రమే మేము అక్రమ నిర్మాణాలు తీసి వేస్తున్నామని తెలిపారు.నరసరావుపేట జిల్లా అయ్యింది కాబట్టి రోడ్డులు కూడా దానికి తగ్గటటుగానే ఉండాలి, మీరు దుకాణాలు రోడ్డు పై తేవటం వల్ల ట్రాఫిక్ సమస్య కూడా ఎక్కువ అవుతుందని ,గతం లో మార్కెట్ సెంటర్ లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉండేది.పోలీస్ వారు తీసుకున్న కొన్ని నిర్ణయల వల్ల అక్కడ ట్రాఫిక్ సమస్య పూర్తిగా తగ్గిపోయిందని అన్నారు.ఇప్పుడు అయిన మీ స్థలం లో మీ దుకాణాలు ఏర్పాటు చేసుకొని చక్కగ వ్యాపారాలు చేసుకోండి.రోడ్డు పైకి వచ్చి మీరు ఇబ్బందీ పడవద్దు.ప్రజలను ఇబ్బందీ పెట్టవద్దు. రెండవ పట్టణ సిఐ వీరేంద్రలి అద్వరయం లో అక్రమ నిర్మాణాలు తొలగిస్తున్నారు.

## మల్లవరంలో మహాశక్తి ప్రచార రథయాత్ర



గోకవరం ఆగస్టు.9 ప్రజా పాలన: గోకవరం మండలం మల్లవరం గ్రామంలో మహాశక్తి రథయాత్ర ప్రారంభించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, గ్రామంలో మహిళలతో గ్రామమంతా పర్యటించి చంద్రబాబు ప్రకటించిన భవిష్యత్తు గ్యారంటీ, మహ శక్తి పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామంలో ఇంటింటికి పర్యటించారు. మహిళా శక్తి తోనే రాష్ట్ర రాజకీయాలలో పెనుమార్పు రాబోతుందని తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు ఇంటి ఇంటికి తిరుగుతూ మహాశక్తి పథకాల కరపత్రాలను పంచుతూ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వ ఆవశ్యకతను తెలియజేసినారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం తోనే మహిళా సాధికారత సాధ్యం అయిందని అన్నారు. తెలుగుదేశ ప్రభుత్వం మహిళలకు రక్షణ కవచంలా పనిచేసేదని కానీ ఈనాడు మహిళలు బయటకు వచ్చి స్వతంత్రంగా తిరిగే పరిస్థితి లేదని అన్నారు. అన్నీ విధాల మహిళలకు భారంగా మారిన వైసిపి ప్రభుత్వ అధికార పీఠాన్ని కదలగొట్టగల శక్తి మహిళలకు మాత్రమే ఉందని నెహ్రూ అన్నారు. మన సొంత కుటుంబాన్ని ఆర్థికంగా బలపరచడానికి మహిళ ఎంత శ్రమ పడుతుందో, అదేవిధంగా విచ్ఛిన్నం అయిపోయిన రాష్ట్ర భవిష్యత్తు ను కాపాడి రాష్ట్రాన్ని ముందుకు నడిపించడానికి మహిళా శక్తి కృషి చెయ్యాలని జ్యోతుల నెహ్రూ అన్నారు. ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసిన పాపానికి మీరు అభివృద్ధి చేయకపోగా, గత అభివృద్ధి ని ఈ ప్రభుత్వం నాశనం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈడుదల లక్ష్మి అర్జునరావు, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, పోలినాటి.ధర్మానందకుమారి, రాపాక లక్ష్మి, యల్లాటి అమ్మాజీ, గెద్దాడ సత్యవేణి, గొల్లపల్లి శ్రీదేవి, చెక్క మరియా, గుండుపల్లి సుజాత, తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో నా భూమి.. నా దేశం కార్యక్రమం ప్రారంభం ఎంపీపీ సుంకర..



గోకవరం ఆగస్టు 9 ప్రజా పాలన: స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన ఆజాదీగా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతీ పంచాయతీలో జయప్రదం చేయాలని గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అన్నారు. గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో ఆజాదీగా అమృత్ మహెూత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా భూమి, నా దేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమన్ని శిలాఫలకం ఆవిష్కరించి ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొబ్బరి మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ప్రతీ గ్రామం నుంచి మట్టిని సేకరించి ఢిల్లీకి పంపించడం జరుగుతుందన్నారు. ప్రతీ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, దీనికి ఆయా గ్రామాల సర్పంచ్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సుంకర వీరబాబు, ఎంపీడీఓ కె.పద్మాజ్యోతి, ఈఓపీఆర్డీ రాజేశ్వరరావు, సర్పంచ్ బత్తుల శ్రీను, ఏపీఓ అప్పలరాజు, నాయకులు తోలేటి రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన పులవర్తి సుధా రెడ్డి




తిరుపతి జిల్లా, పాకాల మండలం, (ప్రజాపాలన న్యూస్): 75వ ఆడికృత్తిక మహెూత్సవం సందర్భంగా పాకాల మండలం ఊట్లవారిపల్లి ఆనందగిరి క్షేత్రంలో కొలువుదీరిన శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి వారికి బుధవారం పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు అనంతరం చైర్మన్ ప్రసాదాలను అందించారు. అంతకుమునుపు మంగళ వాయిద్యాలతో, హెూరెత్తిన దప్పులు, బాణాసంచా మోతతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పాకాల మండలం అధ్యక్షులు బోయపాటి నాగరాజు నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి పాల్గుణ, మాజీ జెడ్పిటిసి కనుమూరి సురేష్ చౌదరి, ప్రసాద్ ( బుజ్జి), ఈశ్వర్ నాయుడు, మోహన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా ను సన్మానించిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి.



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 9 (ప్రజా పాలన ప్రతినిధి. )రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా ను సన్మానించిన పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి. బుధవారం టౌన్ హాల్లో షెడ్యూల్ కులంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై కావలసిన జాగ్రత్తలపై సదస్సు నిర్వహించారు. పల్నాడు జిల్లాకు చెందిన 1952 మంది షెడ్యూల్ కుల రైతులకు 195 .20 లక్షల విలువలతో విత్తనములు మరియు ప్రకృతి వ్యవసాయమునకు అవసరమాకు ఉపకరణములు మొదలగునవి అందించారు. జిల్లా షెడ్యూల్ కులముల సేవా సహకర సంఘం వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, చిలకలూరిపేట ,బొల్లాపల్లి ,అచ్చంపేట, ఎడ్లపాడు, నాదెండ్ల, దాచేపల్లి ,గురజాల ,మాచవరం, పిడుగురాళ్ల, దుర్గి, మాచర్ల, వెల్దుర్తి ,అమరావతి, ఈపూరు, నూజెండ్ల , శావల్యాపురం, వినుకొండ మండలాలు చెందిన 1952 మంది షెడ్యూల్ కులాల రైతులకు 195 .20 లక్షల విలువలతో విత్తనములు ఇవ్వడం జరిగింది .అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా కు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## న్యూరో క్రిటికల్ కేర్ చికిత్సల్లో విప్లవాత్మకం 'గోల్డెన్ అవర్'

**ఈనెల 13న గోల్డెన్ అవర్ గ్లోబల్ ప్రోగ్రాం ఆవిష్కరణ**




అమరావతి,ప్రజాపాలన: "పక్షవాతానికి గురైన వారికి చికిత్స అందించడంలోనూ, ప్రమాదాల్లో గాయపడినవారిని కాపాడటంలో తొలి గంట అత్యంత ముఖ్యమైనది. గోల్డెన్ అవర్ గా పేర్కొనదగిన మొదటి గంట కాల వ్యవధిలో సరైన చికిత్స అందిస్తే కచ్చితంగా మెరుగైన ఫలితాలను సాధించొచ్చు. తొలి గంట వ్యవధిని సద్వినియోగం చేసుకునేలా సకల సదుపాయాలతో, అత్యంత అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో రూపుదిద్దుకున్న వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ వారి గోల్డెన్ అవర్ న్యూరో క్రిటికల్ కేర్ చికిత్సల్లో విప్లవాత్మకం" అని వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు అన్నారు. వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ చేపట్టిన 'గోల్డెన్ అవర్' ప్రోగ్రాం బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. సచివాలయంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో వరుణ్ కార్డియాక్ అండ్ న్యూరో సైన్సెస్ చైర్మన్, ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్, ప్రఖ్యాత న్యూరో సర్జన్ డాక్టర్ పువ్వాడ రామకృష్ణ, స్టేట్ ఐకాన్స్ ఫోరం అధ్యక్షుడు చైతన్య జంగా, డాక్టర్ విశ్వనాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. తొలి గంటలో చికిత్స అందించాల్సిన అంశంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, గోల్డెన్ అవర్ చికిత్సల కోసం ప్రత్యేకంగా అత్యధునాతన చికిత్సా విభాగాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు ఈ సందర్భంగా తెలిపారు.

## కండ్ల కలకల నివారణకు హెూమియో మందుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్‌రావు



నందిగామ ఆగస్టు 9 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయుష్ హెూ మియో కేర్ ఆధ్వర్యంలో కండ్ల కలకల నివారణకు ఉ చితంగా హెూమియో మందులను శాసనసభ్యులు డా క్టర్ మొండితోక జగన్ మోహన్ రావు విద్యార్థులకు పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రస్తుతం కండ్ల కలకల ఇన్ఫెక్షన్ వేగవంతంగా వ్యాపి స్తుందని, ముఖ్యంగా విద్యార్థులు దగ్గర దగ్గరగా ఉ ం డటం వలన త్వరగా ఒకరి నుంచి ఒకరికి వైరస్ వ్యా ప్తి చెందే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలన్నా రు. కండ్ల కలక సోకితే కళ్ళు నలపడం లేదా చేతులు పెట్టడం చేయరాదని, శుభ్రమైన టిష్యూ పేపర్ తో లే దా చేతి రుమాలతో కండ్లు తరచూ తుడుచుకోవా ల న్నారు. కండ్ల కలకలు నివారించడానికి తరచూ చేతు లు శుభ్రం చేసుకోవాలని, కండ్ల కలకలు ఉన్నవారు ఇతరులకు కరచాలనం ఇవ్వద్దని, వారు వాడిన ట వల్స్, కర్చీఫ్స్, చద్దర్లు ఇతరులకు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలన్నారు. అలాగే లక్షణాలు ఉన్న పిల్లలను స్కూలుకు పంపించవద్దని సూచించారు. ఎక్కువగా సమస్యతో బాధపడితే వైద్యుని సంప్రదించాలని చె ప్పారు ఈ కార్యక్రమంలో ఆయుష్ హెూమియోకేర్ వై ద్యుడు డాక్టర్ కె.పృథ్వీ కృష్ణ మరియు స్థానిక వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ఉపాధ్యా యులు పాల్గొన్నారు

## దుష్ఫలితాలు లేని వైద్యం ఆక్యుపంచర్



నరసాపురం, ఆగస్టు 9 (ప్రజాపాలన ప్రతినిధి) :ఏవిధమైన దుష్ఫలితాలు లేని వైద్యం ఆక్యుపంక్చర్ వైద్యమని ప్రముఖ నేచురోపతి, ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి కొండా శ్రీధర్ అన్నారు. బుధవారం స్థానిక 18వ వార్డు వనువులమ్మ ఆలయం వద్ద కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరాన్ని కొండా శ్రీధర్ ఏర్పాటుచేసి మాట్లాడారు. ఏవిధమైన మందులు, ఇంజెక్షన్లు, శస్త్ర చికిత్సలు అవసరం లేకుండా ఆక్యుపంక్చర్ వైద్య విధానంతో అన్ని రకాల రోగాలను నివారించవచ్చునని అన్నారు. ప్రాచీన ఆక్యుపంక్చర్ వైద్య విధానానికి ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందని ప్రజల కోరిక మేరకు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆర్థిక సహకారంతో ప్రతి నెల ఆక్యుపంక్చర్ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు. రోగాల నుంచి ఉపశమనం పొందినవారి సూచనల మేరకు నరసాపురం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో ఈ వైద్య శిబిరాన్ని నేటి నుంచి నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. అన్నారు. ఈ శిబిరం ఏర్పాటుకు ముంగండ శివరంగ గణేష్, సపరపు సాయికుమార్, సమతం మల్లిఖార్జున, శివ ప్రసాద్, అలివేలుమంగ తాయారులు సహాయ సహకారాలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కరనాయుడు, నందా రామకృష్ణ, వడ్డి ఆకేష్, నిమ్మకాయల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి తోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఆగస్టు 9 ప్రజా పాలన ప్రతినిధి పట్ట ణం లో 7 వ వార్డులో మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీ రాం రాజగోపాల్ తాత య్య భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా తాతయ్య గారు ప్రతి ఇంటికి వెళ్లి రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించా లని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నీది కింద ప్రతి నెల 1500 ఇస్తామని, దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యా స్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని. తల్లికి వందనం ప థకం ద్వారా ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి సంవత్సరానికి 15000 ఇస్తామని,మహిళ లందరికీ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని పథకాలను వివరించారు. ఈ సందర్భం గా వార్డు ప్రజలు వీధిలైట్లు సరిగా వెలగడం లేదని. డ్రైనేజీ సౌకర్యం లేదని. కొన్ని వీధులలో సిమెంట్ రో డ్లు వేయలేదని. మున్సిపాలిటీ నీళ్లు రాకపోయినా వే లల్లో బిల్లులు వసూలు చేస్తున్నారని. మంచినీరు సరఫరా జరిగేలా చూడాలని పలు సమస్యలను తా తయ్య దృష్టికి తీసుకువచ్చారు. తాతయ్య మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే స మస్యలు లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు ఈ కా ర్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మేక వెంకటేశ్వరరావు, వార్డు ఇంచార్జ్ యామర్తి బోస్ యాదవ్, గడ్డం రాంబా బు గోపి, బద్రి, నాగరాజు, చందు, శ్రీను, మల్లెల కనక రాజు, కావేటి కోటి, దాసరి నాగరాజు, గొట్టే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకరికల్లు మరియు శాంతినగర్ సమ్మర్ వాటర్ స్టోరేజ్ చెరువులను సందర్శించిన డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 9 (ప్రజా పాలన ప్రతినిధి) నరసరావుపేట పురపాలక సంఘ మంచినీటి సరఫరా సంబంధించిన మంచినీటి స్టోరేజ్ నకరికల్లు మరియు శాంతినగర్ సమ్మర్ వాటర్ స్టోరేజ్ చెరువులను నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం నకరికల్లు మరియు శాంతినగర్ స్టోరేజ్ నీటి నిలువ వాటి వివరాలను గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి మున్సిపల్ అధికారులు వివరించారు. నరసరావుపేట పట్టణంలోని మంచి నీటి సమస్య గత 15 రోజుల నుంచి సమస్య ఉండటం జరిగింది ఈ రోజు మంచినీటి సమస్య లేకుండా దాదాపు నాలుగు నెలల పాటు మంచినీటి ఎటువంటి సమస్య లేకుండా ఈ రెండు నకరికల్లు చెరువు 3361మిల్లి లీటర్లు మరియు శాంతినగర్ చెరువు 1568 మిల్లి లీటర్లు కంప్లీట్ గా ఫీల్ చేయటం జరిగింది. దీనికి సంబంధించి మన నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ గారు మరియు మున్సిపల్ సిబ్బంది నీటి నిలువ ఎప్పటికప్పుడు సమాచారం తెలియపరచడం జరిగింది. ఈ రోజు నరసరావుపేట పట్టణానికి గతంలో కన్నా దాదాపు 3 వేల కనెక్షన్ ఈ రోజు పెరిఫరీ ప్రాంతాలన్నీ కూడా అంటే ఎంతమంది శివారు ప్రాంతాలన్నీ కూడా మంచినీళ్లు లేక ఇబ్బంది పడుతున్నారు వాళ్ళందరికీ కూడా కలిపి దాదాపు 3,000 టాప్ కనెక్షన్స్ ఈ రోజు అదనంగా ఇవ్వడం జరిగింది. గతంలో 18 వేల టాప్ కనెక్షన్స్ ఉంటే ఇప్పుడు దాదాపు 20,000 టాప్ కనెక్షన్ నరసరావుపేట పురపాలక సంఘం మంజూరు చేశారు అని గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు తెలిపారు. అదేవిధంగా రెడ్డి నగర్ లోని నిర్మాణంలో ఉన్న సీ.సీ రోడ్లు మరియు కల్వర్టుల, డ్రైనేజీలు వివిధ పనులను మున్సిపల్ అధికారుల మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి రెడ్డి నగర్ మరియు పోస్టల్ కాలనీలో రోడ్లను సందర్శించారు. అనంతరం స్థానికులు సమస్య అడిగి తెలుసుకొని వారి సమస్యలు సంబంధించిన అధికారులకు ఆదేశించారు అనంతరం రెడ్డి నగర్ లోనే వేంచేసి ఉన్న వినాయక గుడికి సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డ్ ఇన్చార్జిలు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, రెడ్డి నగర్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ వైద్యశాలలోనే అన్ని రకాల రక్త పరీక్షలు



సత్తెనపల్లి ప్రజాపాలన :సత్తెనపల్లి : గత ప్రభుత్వ హయాంలో ఏరియా వైద్యశాలలో రక్తపరీక్షలు అన్ని ప్రైవేటు సంస్థకు అప్పజెప్పిందని, రోగులు తీవ్ర ఇక్కట్లు పడేవారని ఈ ప్రభుత్వం హయాంలో ఏరియా వైద్యశాలలను పూర్తిస్థాయిలో బలోపేతం చేసి, రక్త పరీక్షల కేంద్రానికి అవసరమైన యంత్రాలను, పరికరాలను, వసతులను మెరుగుపరిచామని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం ఏరియా అభివృద్ధి కమిటీ సమావేశం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా రక్త పరీక్ష కేంద్రంలో కొత్తగా వచ్చిన పరికరాలను మంత్రి అంబటి ప్రారంభించారు. ఈ సందర్భంగాఅంబటి మాట్లాడుతూ రెండు నియోజకవర్గాలకు చెందిన రోగులు ఇక్కడికి వస్తుంటారని వీరికి అవసరమైన యంత్ర పరికరాలు ల్యాబ్ లో లేకపోవడంతో గర్భిణీలు, అత్యవసర కేసులలో క్షతగాత్రులు, రక్త పరీక్షలకు ఇబ్బంది పడటం జరిగిందన్నారు. ప్రస్తుతం ల్యాబ్ కు సంబంధించి పరికరాలు అన్నీ సమకూర్చామన్నారు . తద్వారా శాశ్వతంగా రక్త పరీక్షలు పేద ప్రజలకు ఉచితంగా అందుతాయన్నారు. ఇప్పటికీ గవర్నమెంట్ హాస్పిటల్లో 56 రకాల పరీక్షలు ఉచితంగా జరుగుతున్నాయని కొనియాడారు. దీంతోపాటు హాస్పటల్ అభివృద్ధి కమిటీ కూడా ఎంతో శ్రద్ధతో పనిచేస్తుందని వారికి అభినందనలు తెలియజేశారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఈ- సిస్టం ఓపిని ప్రారంభించాలని, తద్వారా ఓపి దగ్గర రోగులకు ఎక్కువ సమయం పట్టదన్నారు. దీంతోపాటు ఒక యాప్ ని డౌన్లోడ్ చేసుకొని దానిద్వారా వారే ఓపిని నమోదు చేసుకునే విధంగా ఈ-సిస్టం ఓపిని ఇంప్లిమెంట్ చేయాలని సూచించారు. దీంతోపాటు హాస్పిటల్లో క్యాంటీన్, ముందువైపు ఉన్న ఖాళీ స్థలాన్ని వాణిజ్య దుకాణాలు నిర్మించాలని తీర్మానం చేశారు . తద్వారా వచ్చిన ఆదాయాన్ని హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. కొత్త కంప్యూటర్లు ఏసీలు కొనటానికి ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశంలో వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు, ఆర్ ఎం ఓ శోభారాణి, డాక్టర్ సుజాత, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, మెడికల్ సూపర్వైజర్ విజయలక్ష్మి, డాక్టర్లు ల్యాబ్ టెక్నీషియన్స్ మొదలగువారు పాల్గొన్నారు.

# నేడు బిజెపి చేస్తున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 9 (ప్రజా పాలన ప్రతినిధి) జగన్ ప్రభుత్వం పంచాయతీ సర్పంచి నిధులను లాగేసుకుని పంచాయతీలను అభివృద్ధి లేకుండా చేస్తుందని బిజెపి నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశానుసారం మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మన జోనల్ ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి సూచనతో ,పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన జిల్లా హెడ్ క్వార్టర్ అయిన నరసరావుపేట పట్టణంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము గ్రామ పంచాయితీలకు ,సర్పంచులకు నేరుగా ఇస్తున్న నిధులను వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పంచాయతీల నుండి అన్యాయంగా నిధులను లాగేసుకుని ,ఈ ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి కుంటుపడే విధముగా మరియు ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చడానికి నిధులు లేకుండా ,సర్పంచులను కీలుబొమ్మలుగా చేసి ,వారికి ఉన్నటువంటి హక్కులను కాలరాశి సర్పంచులను ,వారి కుటుంబాలను ప్రజలలో గౌరవం లేకుండా ,మానసిక వేదనకు గురి చేయడం జరిగిన నేపథ్యంలో ,కొన్నిచోట్ల గ్రామపంచాయతీ సర్పంచులు ఆత్మహత్యలకు కూడా పాల్పడటం జరిగిన నేపథ్యంలోఈ విధమైనటువంటి నిరంకుశత్వ పరిపాలన పై ,భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన ,ప్రజలచే ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ సర్పంచులకు ,మన భారతీయ జనతా పార్టీ నాయకులు ,కార్యకర్తలు అందరం కూడా అండగా నిలబడాలని వారి తరఫున న్యాయపోరాటం చేయాలని సదుద్దేశంతో , మన పార్టీ అధ్యక్షులు శ్రీమతి పురందేశ్వరి నిర్ణయం తీసుకోవడం జరిగినది కావున వారి పిలుపుమేరకు ,ఈనెల 10వ తేదీ మనము పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నరసరావుపేట పట్టణము లోని ఏంజెల్ టాకీస్ వద్ద నిర్వహించుకొని ,తరువాత నేరుగా కలెక్టర్ కార్యాలయమునకు వెళ్లి కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతున్నది . కావున ఈ కార్యక్రమంలో నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం లోని బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,పార్టీలకతీతంగా గ్రామ సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు పాల్గొనవల్సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఉదయం 10 గం.లకు. ఏంజెల్ టాకీస్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ తెలిపారు.

## విజేతలకు బహుమతులు అందించిన మంత్రి అంబటి



సత్తెనపల్లి :ప్రజాపాలన శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవాసంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో జాషువా జీవితము సాహిత్యము అనే అంశముపై వ్యాసరచనా పోటీలను నిర్వహించారు. బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర జలవనరులశాఖామాత్యులు అంబటి రాంబాబుగారి విజేతలకు బహుమతులను, ధృవపత్రములను అందుకొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుర్రం జాషువా పల్నాడు జిల్లా వాడే కావటం మన అదృష్టమని ఆయన సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరత మనందరిపై ఉందన్నారు. పోటీలలో వివిధ పాఠశాలలనుండి 116 మంది విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ సరస్వతీశిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, సత్తెనపల్లికి చెందిన 10వ తరగతి విద్యార్థినులు చి. హర్షిణి ప్రథమ బహుమతిని, మరియు నీహారిక, వైష్ణవిలు కన్సోలేషన్ బహుమతు లను సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాలల చైర్మన్ డాక్టర్ మక్కేన అచ్చయ్య , శ్రీ గుర్రం జాషువా సాహితీ సేవా సంస్థ వ్యవస్థాపకులు పి యిర్మీయా, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్, పక్కాల సూరిబాబు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్, వల్లం నరసింహారావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన వైసీపీ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్



జగ్గయ్యపేట ఆగస్టు 9 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో 23వ వార్డు మంగలి బజార్ నందు 12 లక్షల రూ పాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నియోజక వర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజననాయకులు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు,మున్సిపల్ చైర్మ న్ రంగాపురం రాఘవేంద్రరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన మౌలిక స దుపాయాలు కల్పించేందుకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఇటీవల కాలంలోనే ఈ వార్డు నందు స్థాని కుల కోరిక మేరకు మంచినీటి పైప్లైన్ ను సవరించి 2 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది అని అనారు. నేడు ఇదే వార్డ్ నందు మరొక 12 లక్షల రూపాయలు కేటాయించి 210మీ మేర మ రొక సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో వార్డులో అన్ని మౌలిక స దుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రోడ్డు నిర్మాణ ప నులలో నాణ్యత పాటించి త్వరితగతిన పూర్తి చే యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తు మ్మల ప్రభాకర్,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బా జీ,కౌన్సిలర్ దువ్వల రామకృష్ణ రమాదేవి,తాళ్లూరు వెంకటేశ్వర్లు,గడ్డం శ్రీకాంత్,షేక్ అజ్మత్, షేక్ అబ్దుల్ హాఫీస్,రేగళ్ల నాగరాజు,షేక్ షబ్బీర్,బజార్ రాంబాబు, కామేపల్లి కుమార్,వేముల శివ,వేముల విజయ్ తది తరులు పాల్గొన్నారు.



## వైరల్ గా మారిన రజినీ మాస్ స్పీచ్ డైలాగ్.!



కోలీవుడ్ తలైవర్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా మిల్కీ తమన్నా హీరోయిన్ గా దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన సాలిడ్ మాస్ ఎంటర్టైనర్ చిత్రం "జైలర్" కోసం తెలిసిందే. మరి భారీ హైప్ ని సెట్ చేసుకున్న ఈ చిత్రం ఆడియో లాంచ్ మొన్ననే చెన్నై లో జరిగింది. అయితే ఈ ఈవెంట్ లేటెస్ట్ గా టెలికాస్ట్ కి రాగా ఇందులో సూపర్ స్టార్ ఇచ్చిన మాస్ స్పీచ్ ఇప్పుడు క్రేజీగా మారింది. తనదైన స్టైల్ లో రజినీకాంత్ పర్టిక్యులర్ గా చెప్పిన కొన్ని మాటలు ఇప్పుడు పెద్ద ఎత్తున వైరల్ అవుతున్నాయి. "మొరగని కుక్క లేదు, విమర్శించని నోరు లేదు. ఈ రెండు లేని ఊరూ లేదు అందుకే మన పని మనం చేసుకుంటూ పోదాం..అర్థమైందా బచ్చా" అంటూ తన మార్క్ స్టైల్ లో చెప్పారు. దీనితో ఈ క్లిప్ సోషల్ మీడియాలో సహా ఫ్యాన్స్ అందరిలో ఒక్కసారిగా విపరీతంగా వైరల్ అవ్వడం స్టార్ట్ అయ్యింది. ఇక ఈ అవైటెడ్ చిత్రం అయితే రేపు ఆగస్ట్ 10న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కాబోతుంది.

## మొత్తానికి డాన్ 3 ప్రకటన రావడమే ఆలస్యం



బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ ను 2006 సంవత్సరంలో డాన్ గా చూపిస్తూ ఫర్హాన్ అక్తర్ హిందీ ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. గతంలో అమితాబచ్చన్ చేసిన డాన్ సినిమా కి ఏమాత్రం తీసి పోకుండా షారుఖ్ ఖాన్ డాన్ సినిమా ఉందంటూ విమర్శకుల ప్రశంసలు కూడా దక్కాయి. దాంతో సీక్వెల్ కు రెడీ అయ్యారు. 2011 లో అదే షారుఖ్ ఖాన్ తో ఫర్హాన్ అక్తర్ 'డాన్ 2' సినిమాను రూపొందించాడు. రెండు డాన్ సినిమాలు కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో గత రెండు మూడు సంవత్సరాలుగా డాన్ 3 సినిమా కోసం దర్శకుడు ఫర్హాన్ అక్తర్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూ ఉన్నాడు. గత కొంత కాలంగా షారుఖ్ ఖాన్ ను డాన్ 3 కోసం ఒప్పించేందుకు ప్రయత్నాలు చేసిన దర్శకుడు తాజాగా తన ప్రయత్నాలు విరమించుకుని రణ్వీర్ సింగ్ తో వెళ్లాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తుంది. డాన్ 3 సినిమాను రణ్వీర్ సింగ్ తో చేయబోతున్నట్లుగా అధికారికంగా కూడా ప్రకటన రావడం తో సోషల్ మీడియాలో ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు. డాన్ సినిమాకు రణ్వీర్ సింగ్ ఎంపిక సరైనది కాదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం షారుఖ్ ఖాన్ ను మరిపించే సత్తా రణ్వీర్ సింగ్ కు లేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. షారుఖ్ ఖాన్ చేసిన డాన్ పాత్రను తాను ఎలా చేయగలను అని రణ్వీర్ ఆలోచించుకోలేదా అంటూ కొందరు ఘాటుగానే విమర్శిస్తున్నారు. సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలు అయ్యాయి. బాద్ షా ఒప్పుకునే వరకు దర్శకుడు ఫర్హాన్ అక్తర్ వెయిట్ చేస్తే బాగుండేది అనేది కొందరి అభిప్రాయం. రణ్వీర్ సింగ్ అభిమానులు మాత్రం డాన్ 3 కి ఫర్హాన్ అక్తర్ సరైన ఎంపిక చేసుకున్నాడు అని సినిమా విడుదల తర్వాత అంతా అనుకుంటారనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అన్ని అనుకున్నట్లుగా సజావుగా సాగితే 2025 లో డాన్ 3 పాన్ ఇండియా రేంజ్ లో భారీ ఎత్తున ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## సూపర్ స్టైలిష్ మేకోవర్ లో ఎన్టీఆర్ లేటెస్ట్ లుక్.!




ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివతో భారీ పాన్ ఇండియా చిత్రం "దేవర" చేస్తున్న సంగతి తెలిసిందే. మరి దీనిపై గ్లోబల్ లెవెల్ హైప్ రాగా ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో నడుస్తుంది. ఇక ఈ చిత్రంతో పాటుగా తారక్ పలు యాడ్స్ కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగాలుగా తారక్ ప్రిపేర్ చేసిన లేటెస్ట్ లుక్ అయితే ఇప్పుడు కేజ్రీగా మారింది.ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ అలీమ్ హకీమ్ తారక్ ని సూపర్ స్టైలిష్ గా ప్రిపేర్ చేయగా ఓ మిర్రర్ పిక్ ని అయితే తాను తీసాడు. మరి ఇందులో మంచి స్మార్ట్ గా కూల్ లుక్ లో కనిపిస్తున్నాడు. అయితే ఇది ఓ యాడ్ కోసం రెడీ చేసిన లుక్ కాగా నిన్న అయితే తాను ఈ మేకోవర్ లోకి మారినట్టుగా తెలుస్తుంది. దీనితో ఈ పిక్ ఇప్పుడు ఫ్యాన్స్ కి ఓ రేంజ్ లో కిక్ ఇస్తుండగా మంచి వైరల్ గా కూడా మారింది.

## మహేష్ బర్త్ డే.. నమ్రత రొమాంటిక్ మూమెంట్




సూపర్ స్టార్ మహేష్ బాబు గురించి స్పెషల్ గా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయనకు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన క్రేజ్ ఉంది.కాగా, ఈ రోజు ఆయన పుట్టిన రోజు కావడంతో, సోషల్ మీడియాలో ఆయనకు శుభాకాంక్షల వర్షం కురుస్తోంది. అయితే, ఆయన భార్య నమ్రతా శిరోద్కర్ మరింత డిఫరెంట్ గా మహేష్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మహేష్ కానీ, నమ్రత కానీ, వారి పర్సనల్ ఫోటోలు షేర్ చేయడం చాలా తక్కువగా ఉంటుంది. అప్పుడెప్పుడో నమ్రతను కిస్ చేస్తున్న ఫోటోని మహేష్ షేర్ చేశారు. తాజాగా ఆమె మహేష్ ని వెనక నుంచి హత్తుకొని ఉన్న ఫోటోని షేర్ చేసి బర్త్ డే విషెస్ చెప్పడం విశేషం.ఫోటో చాలా రొమాంటిక్ గా ఉంది. మహేష్ ని ఆమె ప్రేమగా ఎంబీ అని పిలుచుకుంటారు. క్యాప్షన్ లోనూ అలానే ప్రస్తావించారు. ఇదిలా ఉండగా, ప్రస్తుతం మహేష్ త్రివిక్రమ్ దర్శకత్వంలో గుంటూరు కారం సినిమాలో చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో వస్తున్న మూడో సినిమా ఇది. ఈ మూవీ నుంచి తాజాగా మహేష్ లుక్ ని తెలియజేసేలా ఓ ఫోటో విడుదల చేశారు. అందులో ఆయన సూపర్ మాస్ గా కనిపిస్తున్నాడు. లుంగీ కట్టి, చేతిలో బీడీ పట్టుకొని ఉండగా, ఫ్యాన్స్ కి ఈ పోస్టర్ తెగ నచ్చేసింది. అయితే, ఈ మూవీ విషయంలో ఫ్యాన్స్ చాలా నిరుత్సాహంగా ఉన్నారు. ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా , కనీసం షూటింగ్ కూడా పూర్తి చేసుకోలేకపోయింది. హీరోయిన్ మారడం వల్ల మరింత ఆలస్యమౌతూ వస్తోంది. పూజా హెగ్డే హీరోయిన్ గా ఉండాల్సింది. కొన్ని కారణాల వల్ల ఆమ ఈ మూవీ నుంచి తప్పుకుంది. దీంతో, శ్రీలీల సెకండ్ హీరోయిన్ నుంచి మెయిన్ హీరోయిన్ గా మారిపోయింది. కాగా, మహేష్ బర్త్ డేకి కూడా కనీసం టీజర్, ట్రైలర్ ఉంటుందని అనుకున్నారు. కనీసం సాంగ్ అయినా ఉంటుందని భావించారు. కానీ, అవేమీ లేకుండా సింపుల్ గా ఓ పోస్టర్ విడుదల చేయడంతో ఫ్యాన్స్ బాగా హర్ట్ అయ్యారు. ఇదిలా ఉండగా, మహేష్ మాత్రం తన పుట్టిన రోజుని ఫ్యామిలీతో ఫారిన్ లో సెలబ్రేట్ చేసుకుంటున్నారు.

## యూఎస్ లో రజినీకాంత్ "జైలర్" సెన్సేషన్!




రజనీకాంత్ టైటిల్ రోల్‌లో నటించిన కోలీవుడ్ మూవీ జైలర్ రేపు ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కి సిద్ధంగా ఉంది. బీస్ట్ ఫేమ్ నెల్సన్ దిలీప్‌కుమార్ ఈ బిగ్గీకి దర్శకుడు. ఈ చిత్రం విడుదలకు ముందే యుఎస్ బాక్సాఫీస్ వద్ద 800 కే డాలర్లు వసూలు చేయడం జరిగింది. ప్రీమియర్ల ద్వారానే ఈ సినిమా 1 మిలియన్ డాలర్ల మార్కును అందుకుంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే, ఈ ఏడాది USA బాక్సాఫీస్ వద్ద 1 మిలియన్ మార్కును దాటిన మొదటి భారతీయ చిత్రంగా జైలర్ అవుతుంది. ట్రైలర్ మరియు ప్రచార చిత్రాల కారణంగా సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. తమన్నా భాటియా, మోహన్‌లాల్, జాకీ ష్రాఫ్, శివరాజ్‌కుమార్, వినాయకన్, సునీల్, యోగిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో రజనీకాంత్ భార్యగా రమ్యకృష్ణ నటిస్తోంది. ఈ చిత్రానికి సంగీతం అనిరుధ్ రవిచందర్ అందించగా, సన్ పిక్చర్స్ నిర్మించింది.

## ఇన్నాళ్ళకు మెగా 'దిల్' కాంబో..



వెంకట రమణా రెడ్డి అంటే ఎవరికీ తెలియకపోవచ్చు కానీ.. దిల్ రాజు అంటే సినీ పరిశ్రమలో తెలియని వారే ఉండకపోవచ్చు. కెరీర్ లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని డిస్ట్రిబ్యూటర్‌గా, ఆ తర్వాత నిర్మాతగా మారారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై.. ఓ వైపు స్టార్ హీరోల సినిమాలను నిర్మిస్తూనే.. మరోవైపు కంటెంట్ బాగుంటే చిన్న సినిమాలనూ ప్రోత్సహిస్తూ కెరీర్ లో ముందుకు దూసుకువెళు తున్నారు. అలా 2003 నుంచి సినీ నిర్మాణ రంగంలో ఓ చెరగని ముద్ర వేశారు దిల్ రాజు. శతమానం భవతితో జాతీయ స్థాయి అవార్డు అందుకున్న ఆయన.. రీసెంట్ గా తన సమర్పణలో వచ్చిన బలగంతో అంతర్జాతీయ స్థాయిలో ఆకట్టుకున్నారు.అయితే తెలుగులో ఎంతో మంది స్టార్ హీరోలతో పని చేసిన ఆయన.. ఇద్దరు అగ్ర నటులతో మాత్రం సినిమా చేయలేకపోయారు. వారే మెగా స్టార్ చిరంజీవి, నందమూరి నటసింహం బాలకృష్ణ.అయితే ఇప్పుడు రానున్న రోజుల్లోనూ మంచి కథా చిత్రాలను తెరకెక్కించడవే లక్ష్యంగా పెట్టుకున్న దిల్ రాజు.. త్వరలోనే మెగా స్టార్ చిరంజీవితో ఓ సినిమా చేయబోతున్నారని సమాచారం అందింది. త్వరలోనే ఆయన బ్యానర్ పై చిరుతో కలిసి సినిమా చేస్తారని ప్రస్తుతం కథనాలు వస్తున్నాయి. ఇప్పటికే చర్చలు కూడా జరిగాయని, చిరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలిసింది. ఈ సినిమాకు డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తారని తెలిసింది. ప్రస్తుతం అనిల్.. బాలకృష్ణతో 'భగవంత్ కేసరి' సినిమా చేస్తున్నారు. ఇది అక్టోబర్ లో రిలీజ్ కానుంది. ఈ సినిమా పూర్తవ్వగానే చిరుతో సినిమా చేస్తారని ఇన్ సైడ్ టాక్. చిరు కోసం ఓ సాలిడ్ స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. ఇకపోతే చిరంజీవిలో ఫన్ యాంగిల్ కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఆయనకు ఊపు రావాలేగాని.. ఫన్ యాంగిల్ పీక్స్ లో ఉంటుంది. రీసెంట్ రిలీజైన వాల్తేరు వీరయ్యలో మస్త్ కామెడీ పండించారు. భోళా శంకర్ లోనూ అలాంటి కామెడీయే చేశారని ఇప్పటికే అర్థమైపోయింది. ఇక చిరు ఫన్ యాంగిల్ కు అనిల్ మార్క్ కామెడీ తోడైతే ఆ ఫన్ ఎంటర్ టైన్మెంట్ వేరే లెవల్ లో ఉంటుందని చెప్పొచ్చు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.